


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 20 నవంబర్ 2025 | పేజీలు 15






# అడ్మిషన్ల తీరు అయోమయం..!

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**

కూటమి సర్కార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను నిర్వీర్యం చేస్తోంది. గత ఏడాది నుంచి జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు దారుణంగా పడిపోయాయి. కనీసం ఒక్కో కళాశాలల్లో 40శాతం సీట్లు భర్తీ కాకపోవడం ఇందుకు నిదర్శనం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోని కొన్ని ఆర్ట్స్ గ్రూప్ లో సింగిల్ డిజిట్ కు ప్రవేశాలు పడిపోయాయి. ఇందుకు ప్రధాన కారణం అడ్మిషన్ల ప్రక్రియను సకాలంలో చేపట్టకపోవడమే ప్రధాన కారణమని విద్యావేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి జూన్ మాసంలో అడ్మిషన్లు చేపట్టాల్సిన ఉన్నత విద్యామండిలి నవంబర్ చివరి వారం వరకు ప్రవేశాలు జరపడం దారుణమని మేధావులు మండిపడుతున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా చంద్రబాబు సర్కార్ అడుగులు వేయడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. మిగతా 2లో..

- డిగ్రీ కళాశాలల్లో 40శాతానికి దాటని అడ్మిషన్లు
- జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో దారుణంగా పడిపోయిన ప్రవేశాలు
- ప్రైవేటు కళాశాల పరిస్థితి మరీ దారుణం
- టీటీడీ విద్యాసంస్థల్లో మాదిరిగా ప్రవేశాలు
- స్పాట్ అడ్మిషన్లకు మొగ్గ చూపని విద్యార్థులు

## డిస్కౌంట్ ఇస్తాం..కళాశాలల్లో చేరండి..

కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన 2024 నుంచి ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకపోవడంతో ప్రైవేటు డిగ్రీ కళాశాల్లో అడ్మిషన్లు దారుణంగా పడిపో యాయి. 2025-28 విద్యాసంవత్సరానికి సంబంధించి నవంబర్ నెల గడు స్తున్నా ఇప్పటి వరకు ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో పలు కోర్సులల్లో కనీసం 40శాతం అడ్మిషన్లు జరగకపోవడం విశేషం. దీంతో తిరుపతి నగరంలోని పలు ప్రైవేటు కళాశాలలు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు గత మూడు రోజులుగా ఫోన్లు చేసి ఫీజులో సుమారు 30 నుంచి 60శాతం వరకు డిస్కౌంట్ ఇస్తామని తమ కళాశాలల్లో ప్రవేశాలు పొందాలని అభ్యర్థి స్తున్నారు. ఎలాగైనా కళాశాలలను పరిరక్షించుకోవాలని ప్రధాన ఉద్దేశంతో యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను ప్రసన్నం చేసుకునే పనులో ప డ్డాయి. స్పాట్ అడ్మిషన్లు గురువారంతో ముగియనుండటంతో ప్రైవేటు కళాశాలలు విద్యార్థులను, తల్లిదండ్రులను అభ్యర్థిస్తూ సమాచారం అందిస్తున్నారు.

## పీజీ అడ్మిషన్లపై తీవ్ర ప్రభావం

బాబు సర్కార్ నిర్లక్ష్య ధోరణితో జిల్లాలో ఇటు ప్రభుత్వ, అటు ఎయిడెడ్, టీటీడీ, ప్రైవేటు డిగ్రీ కళా శాలల్లో అడ్మిషన్లు దారుణంగా పడిపోవడంతో వచ్చే ఏడాది నుంచి మరో మూడు ఏళ్ల పాటు పీజీ అడ్మిషన్లపై ప్రభావం పడనుంది. జిల్లాలోని వర్సిటీలలో పీజీ కోర్సులలో ఇప్పటికే ప్రవేశాలు 55శాతం సైతం దాటకపోవడం ఆవేధన కలిగించే అంశం. దీంతో గత ఏడాదితో పాటు ఈ ఏడాది డిగ్రీ కోర్సులలో ప్రవేశాలు దారుణ స్థాయికి దిగజారడంతో 2026-27, 20227-28 విద్యాసంవత్సరానికి సంబంధించి వర్సిటీల ల్లో పీజీ కోర్సుల ప్రవేశాలు కనీసం 35 శాతానికి చేరేనా అనే అనుమానం విద్యా వేత్తలు, మేధావులను కలవరపెడుతోంది. దీంతో వర్సిటీ భవితవ్యం ఆగమ్య గోచరమేనని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



4లో..

# పండుగ వాతావరణంలో అన్నదాత సుఖీభవ

- జిల్లాకు చెందిన 1,54,908 రైతు కుటుంబాలకు రూ.7,000 చొప్పున రూ.104.15 కోట్ల నగదు జమ చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ రెండు విడతలు కలిపి జిల్లాలో రూ.211కోట్లు జమ
- రైతులకు అవసరమైన మేర యూరియా విడతల వారీగా అందిస్తాం.. రైతులు ఆందోళన చెందవద్దు
- పంట రుణాల కింద ఖరీఫ్ సీజన్‌లో రూ.6,300 కోట్లు ఇచ్చాం.. రాబోయే రబీ సీజన్‌కు రూ.4,360 కోట్లు అందిస్తున్నాం
- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

పండుగ వాతావరణంలో జిల్లాలో అన్న దాత సుఖీభవ - పిఎం కిసాన్ 2వ విడత కార్యక్రమంలో 1,54,908 రైతు కుటుం బాలకు రూ. 7,000 చొప్పున రూ. 104. 15 కోట్ల నగదు రైతుల ఖాతా లకు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం నాయుడుపేటలోని శ్రీనివాసా కళ్యాణ మండపంలో అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ 2వ విడత నగదు జమ చేసే కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తో కలసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.



- చావాలిలో రైతులతో మాటమంతి కార్యక్రమం
- రైతులతో కలిసి వరి నాట్లు వేసిన కలెక్టర్,ఎమ్మెల్యే

# రైతు కూలీలుగా మారిన కలెక్టర్, ఎమ్మెల్యే

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా రైతుల కొరకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ పింకిసాన్ కార్యక్రమం బుధవారం నాయుడుపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ నాయుడుపేట పట్టణానికి పోతు మార్గమధ్యలోని చావాలి వద్ద రైతులతో మాటమంతి కార్యక్రమంను సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల మిగతా 2లో..



# సింహవాహనంపై యోగనరసింహుడి అలంకారంలో సిరులతల్లి



వివరాలు 8లో

## మొదటిపేజీ తరువాయి వార్తలు

# అడ్మిషన్ల తీరు.. అయోమయం..

### టీటీడీ విద్యా సంస్థలల్లో మాదిరిగా ప్రవేశాలు

టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న డిగ్రీ కళాశాలల్లో 70శాతం వరకు అడ్మిషన్లు జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం స్పాట్ అడ్మిషనుల కొనసాగుతున్న నేపథ్యంలో టీటీడీ అధికారులు హాస్టల్ వసతి కోసం సీట్లు కెపాసిటీని పెంచకపోవడంతో ఎస్వీడబ్ల్యూతో పాటు ఎస్వీ ఆర్ట్స్, ఎస్ జి ఎస్ కళాశాల్లో స్పాట్ అడ్మిషన్లపై విద్యార్థులు మొగ్గు చూపడం లేదు. పలు మార్లు ఈ విషయంపై టీటీడీ అధికారులకు విద్యావేత్తలు, కళాశాలల యాజమాన్యం తల్లిదండ్రులు మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దీంతో ఈ ఏడాది టీటీడీ విద్యాసంస్థలల్లో సైతం ఒక్కో కళాశాలల్లో 200 సీట్లుకు పైగా మిగిలిపోయే అవకాశం ఉంది.

## రైతు కూలీలుగా మారిన కలెక్టర్, ఎమ్మెల్యే

విజయ్ శ్రీ తో కలిసి నిర్వహించారు.అనంతరం పొలంబాట పట్టి రైతుల కష్టాలను తెలుసుకోవడం కోసం రైతులతో కలసి కూలీగా మారి కలెక్టర్ వెంకటేశ్వరన్,ఎమ్మెల్యే విజయ్ శ్రీ వరి నాట్లు వేశారు.దీంతో రైతులలో ఒక్కసారిగా ఉత్సాహం నెలకొంది.అదేవిదంగా అక్కడ ఉన్న పంట పొలాలను పరశీలించి రైతులతో మాట మంతి కార్యక్రమం నిర్వహించారు. రైతులతో మాట్లాడి రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే అధికారుల దృష్టికి తీసుకొని రావాలని పిలుపునిచ్చారు.తమతో పాటు నాట్లు వేయడంతో రైతులు సంబర పడ్డారు.ఈ సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం,నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్,టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి,టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, చిల్లకూరు ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్య క్షులు కేవి నాయుడు, రాష్ట్ర సర్పంచ్ ల సంఘం కార్య నిర్వాహక కార్య దర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి,ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్,టీడీపీ సీనియర్ నాయకులు పాపాడి రాజా రెడ్డి,పేరం రమేష్ నాయుడు,నూతల పాటి ప్రసాద్ నాయుడు, కృష్ణా రెడ్డి,సన్నారెడ్డి వేణు రెడ్డి, మదన్ మోహన్ నాయుడు, నేలవల్లి సిద్దులయ్య నాయుడు,ఉదయ్ నాయుడు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లుల ఖాతాలో రవాణా భత్యం జమ

### - సమగ్ర శిక్ష, అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మద్దిపట్ల వెంకటరమణ సమగ్ర శిక్ష, చిత్తూరు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ప్రభుత్వ పాఠశాలలో అర్హత గల విద్యార్థులకు నిబంధన మేరకు విద్యార్థులకు రవాణా భత్యం 166 లక్షలు మంజూరు చేయడం జరిగిందని సమగ్ర శిక్ష, అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మద్దిపట్ల వెంకటరమణ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఒకటి నుంచి పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులలో అర్హత గల విద్యార్థులకు రవాణా భత్యం సంవత్సరానికి ఒక్కొక్కరికి రూ 6000 చొప్పున వాళ్ళ తల్లుల ఖాతాలో జమ చేయబడునని, మొదటి విడతగా రూ 5,553 మందికి ఐదు నెలలకు రూ.3000 చొప్పున వారి తల్లి ఖాతాల యందు జిల్లా మొత్తంగా రూ 1,66,59,000 ఒక కోటి 66 లక్షల యాభై తొమ్మిది వేల రూపాయలు ప్రభుత్వం ద్వారా జమ చేయబడినదని. అర్హత పొందిన విద్యార్థుల జాబితాను మండల విద్యాశాఖ అధికారులకు పంపడం జరిగినదని తెలిపారు.

## మహిళలు స్వీయ రక్షణకు శక్తీ యాప్ కీలకం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మహిళా సంరక్షణ కార్యదర్శి ఆధ్వర్యంలో బహదూర్ పేట సచివాలయం, పోలీస్ కోటర్స్ 4, 5, 7, 8 వ వార్డుల్లో శక్తీ యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, మహిళా పోలీసు సులోచన, శ్రీహిత బృందం పాల్గొని స్థానిక మహిళలకు శక్తీ యాప్ వినియోగం, అత్యవసర సమయాల్లో ఎలా ఉపయోగపడుతుందో, అందుబాటులో ఉండే భద్రతా సేవలను వివరించారు. మహిళలు రక్షణ, వెంటనే స్పందించే పోలీస్ సేవలు, ఎస్ ఓ ఎస్ ఫీచర్ వంటి అంశాలపై ప్రత్యేకంగా మహిళలకు ప్రత్యక్ష ప్రదర్శనతో అవగాహన కల్పించారు. సమాజంలో మహిళల భద్రతకు శక్తీ యాప్ ఎంత ముఖ్యమో సిబ్బంది వివరించడం స్థానిక మహిళల్లో మంచి స్పందన పొందింది.

### అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పంపిణీని ప్రారంభించిన

# శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం ఏర్పేడులో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ ద్వారా 22 వేల 552 కుటుంబాలకు 18 కోట్లు 64 లక్షలు రూపాయలు చెక్కును బొజ్జల సుధీర్ రెడ్డి రైతులుకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా సూపర్ 6 పథకాలలో ఒక్కోక్కటి అమలు చేస్తుందన్న ఎమ్మెల్యే తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు 20 వేలు అందిస్తామని చెప్పాము. మొదటి విడతలో భాగంగా 7000 వేల రూపాయలు ప్రతి రైతు ఖాతాలో జమ చేయడం జరిగింది. రెండో విడతలో భాగంగా రాష్ట్ర ప్రభుతం 5000 వేలు, కేంద్ర ప్రభుత్వం 2000 వేలు రూపాయలు జమ చేస్తుంది. చెప్పున మాట ప్రకారం ఒక్కో పథకం అమలు చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వం లాగ మాది మాటల ప్రభుత్వం కాదు, చేతులు ప్రభుత్వం అని తెలిపిన ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, మండల పరిషత్ అధికారులు, శ్రీ కాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, రావెళ్ల మునిరాజా నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు పి నాగరాజు నాయుడు, పి ధనంజయలు నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిరెడ్డి, అచ్చింతల కృష్ణ యాదవ్, కృష్ణవేణి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదాత సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**యాదమరి, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ - పీ ఏం కిసాన్ రెండవ విడత నిధుల కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది.బుదవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఎల్ఏ మురళీమోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రధాని మోడీ, సీ ఏం చంద్రబాబులా సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వంగా పనిచేస్తోందని అభివర్ణించారు.అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి పారదర్శకంగా,ఎటువంటి షరతులు లేకుండా నేరుగా రైతుల ఖాతాలకు నగదు బదిలీ చేస్తున్నామని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని 33881 మంది అన్నదాతలకు దాదాపు 22.65 కోట్లు నిధుల చెక్కును ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, తహశీల్దార్ పార్థసారథి,ఎంపిడిఓ వీరేంద్ర, ఏఓ దీప,రైతులు తదితరులు పాల్గొన్నారు.

### అలిపిరిలో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హెూమం టికెట్లు 10 రోజుల పాటు రద్దు

**తిరుమల, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు అలిపిరిలో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హెూమం టికెట్లను రద్దు చేస్తూ టిటిడి నిర్ణయం తీసుకుంది. భక్తులు సహకరించాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

### కనకదుర్గమ్మ సేవలో మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామిని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వామి దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానం అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాధవయ్య, సుబ్రహ్మణ్యం, తేజు రాయల్, ప్రసాద్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## పచ్చదనం - పరిశుభ్రతతోనే సుస్థిరాభివృద్ధి

**పెళ్ళకూరు, మేజర్ న్యూస్:** గ్రామాలలో పచ్చదనం- పరిశుభ్రతతోనే ప్రజలకు స్థిర అభివృద్ధి కలుగుతుందని ప్రగతికి పట్టుకొమ్మలైన గ్రామాలలో పచ్చదనం- పరిశుభ్రతతో ప్రజలందరూ మెలగాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రమీలరాణి అన్నారు.బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు థీమ్ 5 పరిశుభ్రత పచ్చదనం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు కావలసిన మౌలిక వసతులలో భాగంగా త్రాగునీరు, రహదారులు, పర్యావరణం, పరిశుభ్రత, పచ్చదనం వంటి వనరులు సమకూర్చే విధంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.అలాగే గ్రామాలలో ప్రజలకు పేదరికం లేకుండా, సామాజిక న్యాయం సమకూర్చేలా, భద్రత భరోసా ఇచ్చేలా, అందరూ స్నేహపూర్వకంగా సుస్థిరత నెలకొనేలా గ్రామాలు అభివృద్ధి చెందేలా చూసుకోవలసిన బాధ్యత అధికారులమైన మన పై ఉందని ఆ దిశగా అందరు కలిసి మెలిసి ఉండేలా గ్రామాలను తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, రాష్ట్ర సర్పంచ్ ల సంఘం కార్యానిర్వాహక కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి,ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్ తదితరులు ఉన్నారు.

# శ్రీకాళహస్తిలో అంతర్జాతీయ బాలలు హక్కులు వారోత్సవాలు





**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ శ్రీకాళహస్తి ఆర్పిడిఎస్ జడ్పీ బాయ్స్ హైస్కూల్ శ్రీకాళహస్తి పాఠశాలలో బాలలు దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ పి ముని శ్రావణి పిడియాలజిస్ట్ పిల్లల పోషకాహారం గురించి మరియు పిల్లల మానసిక ఆరోగ్యం గురించి వారి ఎదుగుదల గురించి ప్రస్తావించడం జరిగింది. పిల్లలకి అమలు చేయబడిన ప్రధానమైన నాలుగు హక్కులు జీవించే హక్కు ,రక్షణ హక్కు ,అభివృద్ధి హక్కు ,పాల్గొనే హక్కు గురించి వివరించడం జరిగింది . పిల్లలు రక్షణ కొరకు జిల్లా స్థాయిలో బాలల రక్షణ విభాగం ఏర్పాటు చేయబడడం జరిగిందని , పిల్లలకి ఎటువంటి సమస్యలు ఉన్న 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలియజేశారు. మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ మంజరి మాట్లాడుతూ పిల్లలందరూ చక్కగా చదువుకొని అభివృద్ధి చెందాలని ఆశించడం జరిగింది. ఈ రోజుల్లో పిల్లలకు చదువుకోవడానికి చాలా అవకాశాలు ఉన్నాయని , టెక్నాలజీని దుర్వినియోగం కాకుండా మంచి విషయాల కోసం వాడాలని పిల్లలకు హిత బోధ చేయడం జరిగింది. పిఓఐసి కల్పన ఎల్సిపిఓ శోభా రాణి మాట్లాడుతూ పిల్లలు సంరక్షణ చట్టాల గురించి, పిల్లలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులు గురించి, ముఖ్యంగా ఫోక్సో ఆక్ట్ గురించి పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయు తీగల వెంకటయ్య మాట్లాడుతూ జిల్లాస్థాయి అధికారులు తమ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు హర్షాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిపియు సిబ్బంది కల్పనా పి ఓ ఐ సి, శోభారాణి ఎల్సిపిఓ ఐసిడిఎస్ సిబ్బంది భాగ్యలక్ష్మి సూపర్వైజర్ ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

# అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల ఆటల పోటీలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరులోని పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. బుధవారం ఉదయం సిడిపిఓ మెహబూబి ఆద్వర్యంలో చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ నెల 14 నుంచి 21వ తేది వరకు బాలల దినోత్సవంలో భాగంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ చిన్నారులకు పాఠశాల స్థాయి నుంచే ఆట పాటలపై అవగాహన కల్పిస్తే వారు పెరిగే కొద్దీ ఇష్టంగా మార్చుకుని ఆరోగ్యంగా పెరుగుతారన్నారు. అదే విధంగా చిన్నారులు అంగన్‌వాడి కేంద్రాల్లో లభిస్తున్న పౌష్టికాహారాన్ని చిన్నారుల ఇష్టంగా తీసుకుంటే ఆదరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు కుర్చీ ఆట, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ శారదాంబ, సూపర్‌వైజర్ రేణుకమ్మ, పద్మ, వర్కర్లు పెంచలమ్మ, ఇందిర, అలేఖ్య, కమల, ప్రసన్న, సుజాత, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు సుధాకర్, అరుణ, టాట ట్రస్ట్ పద్మశ్రీ, సభ్యులు చిన్నారులు పాల్గొన్నారు.

# ఆత్మ నిర్భర్ భారత్‌తో దేశం ఆర్థికంగా బలోపేతం అవుతుంది



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ఆత్మ నిర్భర్ భారత్ వలన దేశం ఆర్థికంగా బలోపేతం అవుతుందని భారత ప్రధాని పిలుపు మేరకు అందరం స్వదేశీ వస్తువులనే వాడుదామని భాజపా నాయకులు అంజూరు అంకయ్య ఆచారి కోరారు.బుధవారం మండలంలోని కలుగుర్తిపాడులో ఆ పార్టీ చిట్టమూరు మండల మాజీ అధ్యక్షులు శ్రీరాం నాగరాజుతో కలిసి ఇంటింటికి వెళ్లి ఆత్మనిర్భర భారత్ కరపత్రాలను పంపిణీ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.స్వదేశీ వస్తువుల తయారీ,వాడకం ద్వారా స్థానిక ఉత్పత్తులు తయారు చేసే ఉత్పత్తి దారులు లబ్ధి పొందుతారని కూడా ప్రకటనలో పేర్కొన్నారు.

# 24న కోటలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

**కోట మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీ సాయి సంస్థాన్ బాబా మందిరంలో ఈ నెల 24వ తేది ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనునున్నట్లు ఎంవి. రావు.ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు. లీలా. మోహన్ కృష్ణ తెలిపారు. నెల్లూరు పట్టణానికి చెందిన దేశవ్యాప్తంగా పలు సంస్థలు నెలకొల్పిన వాసన్ ఐకేర్ కంటి వైద్యశాలకు చెందిన నేత్ర వైద్య నిపుణులచే ఈ కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని కంటి సమస్యలతో బాధపడేవారు ఈ శిబిరంలో పాల్గొని వారి కంటి సమస్యలు తెలియజేసి నేత్ర వైద్య నిపుణులచే కంప్యూటర్ పరీక్షలు చేయించుకుని అనంతరం వారి నేతృత్వంలో ఉచితంగా మందులు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కంటిలో శుక్లాలు ఉండి కనుచూపు కానరాని వారికి కంటి పరీక్షలు అనంతరం అదే రోజు కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తున్నాం. ఈ శిబిరానికి హాజరయ్యే కంటి సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరు వారి ఆధార్ కార్డు జిరాక్స్ తో హాజరవుతూ తలస్నానం చేసి విధిగా హాజరు కావాలని లీలామోహన్ కృష్ణ కోరారు.

# రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ఐ హాకీ పోటీలకు ఎల్‌ఎపి విద్యార్థులు.



గూడూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎల్‌ఎపి విద్యార్థులు ఎంపికవడంపై డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన నెల్లూరు పట్టణంలోని "ఏ.సి సుబ్బారెడ్డి స్టేడియం"లో జరిగిన జిల్లా స్థాయి హాకీ ఎంపికల్లో "లిటిల్ ఏంజెల్ పబ్లిక్ స్కూల్" నుండి నోవక్ ఆకాష్, లితేష్ (6 వ తరగతి ) సూర్య తేజ, భువనేష్ మీన(7 వ తరగతి ) అను విద్యార్థులు ఎంపిక కావడం సంతోషదాయకమన్నారు. ఈ నలుగురు విద్యార్థులు ఈ నెల 22, 23, 24 తేదీలలో తిరుపతి జిల్లా, చంద్రగిరిలో జరగనున్న రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ఐ అండర్ -14 బాలుర కేటగిరి హాకీలో ఆడనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులకు మరియు వీరికి శిక్షణ నిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు మాస్టర్ కృష్ణయ్యకి లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

# పేటలో థీమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ శిక్షణ



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో బుదవారం ఎంపిడీఓ మురలి క్రిష్ణ ఆధ్వర్యంలో సర్పంచులకు , కార్యదర్శులకు దీమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో పేదరికం లేని,మెరుగైన జీవనోపాదులు, ఆరోగ్యకరమైన గ్రామం, నీటి సమృద్ధి కలిగిన గ్రామంగా, పరిశుభ్రమైన, హరిత గ్రామంగా, స్వయం సమృద్ధిగా మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయం, సామాజికంగా భద్రత కలిగిన, సుపరి పాలన, మహిళా స్నేహపూర్వక గ్రామంగా ఉండాలనేదే థీమ్ ముఖ్య నిర్వచనం. పారిశుధ్యంలో చెత్త ను తొలగించడం మాత్రమే కాకుండా ఆ చెత్తను స్వీప్ చేసి త ద్వారా సక్రమైన రీతిలో సంపదగా మార్చడం, మురుగు నీటి పారుదల వ్యవస్థ పనితీరు యల్‌డబ్లుయుపిసి ద్వారా బాగుపర్చడం, బహిరంగ మలవిసర్జన నిర్మూలించి అందరు ఓ డియఫ్ం వ్యక్తి గత మరుగుదొడ్లు సక్రమ మైన రీతిలో వాడుకొనేలా ప్రజలను చైతన్య పరచడం ద్వారా, కార్యాచరణపూర్తి చేయడం వంటి అంశాలపై ఆధారపడి వుంటుందని, ఇవి సక్రమంగా లేనపుడు, మనం చేయలేనపుడు, దీని యొక్క ప్రభావం మానవ మనుగడపై దుష్ప్రభావాలు చూపి ఆరోగ్య,ఆర్థిక,ఉత్పత్తి రంగాలపై ప్రభావం చూపుతాయని, ఎక్కడ శుభ్రత ఉంటుందో... అక్కడ ఆరోగ్యం,అభివృద్ధి ఉంటుందని, పారిశుధ్యం అనేది వ్యక్తి నుండి వ్యవస్థ వరకు చేపట్టవలసిన ఉన్నతమైన బాధ్యత అని గ్రామాల పచ్చదనం కొరకు, ప్రజల ఆహ్లాదం ఆనందం ఆరోగ్యం,కొరకు పర్యావరణ పరి రక్షణ కొరకు గ్రామాలలో మొక్కలు విరివిగా నాటి వాటిని పెంచడం ఒక్కటే మనకు వున్న మార్గం, లక్ష్యం అని తెలిపారు.

# మీ డబ్బు - మీ హక్కు గోడపత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మీ డబ్బు- మీ హక్కు అనే నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మౌర్యతో కలిసి మీ డబ్బు- మీ హక్కు గోడ పత్రికను జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లెయిమ్ చేయని లేదా మరిచిపోయిన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పించబడుతుందన్నారు. ప్రజలు బ్యాంకులో డిపాజిట్స్ చేయడం, షేర్స్, బీమా పాలసీలు ఇతర ఆర్థిక సాధనాలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా తమ కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేసుకుంటున్నారు అని, అయితే కొన్ని సందర్భాలలో ఈ ఆస్తులు పరిపక్వతకు వచ్చిన తరువాత లబ్ధి దారులకు చేరకపోవడానికి ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు లేదా నామినీ వివరాల లోపం వంటి కారణాలు ఉన్నాయి అని చెప్పారు. ఈ నేపద్యం లో భారత ప్రభుత్వ సమన్వయంతో 5 ప్రధాన ఆర్థిక సంస్థలు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజి బోర్డు ఆఫ్ ఇండియా , ఇన్సూరెన్సు రెగ్యులటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా , పెన్షన్ ఫండ్ రెగ్యులటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ కలిసి మూడు నెలల ప్రచారాన్ని ప్రాంభించాయని తెలిపారు . ఈ ప్రచారం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లెయిమ్ చేయని నిధులను గుర్తించి సరి అయిన పత్రాలతో సులభం గా క్లెయిమ్ చేసుకోవడానికి వీలు కల్పించబడుతుందని తెలిపారు.క్లెయిమ్ చేసుకొని నిధులను ఇప్పుడే క్లెయిమ్ చేసుకొని మరిచిపోయిన ఆర్థిక ఆస్తులను కొత్త అవకాశాలుగా మార్చుకోవాలని బ్యాంకు వినియోగదారులకు సూచించారు. జిల్లా లో గత 10 సంవత్సరాలుగా బ్యాంకు ఖాతాలో ఏ విధమైన ఆర్థికలవదేవీలు జరపకుండా ఉన్నటువంటి ఖాతాలు ఖాతాలలో నిలవ ఉన్న నగదు వివరాలు జిల్లా మొత్తం లో 5,50,632 ఖాతాలలో 112.42 కోట్లు నిల్వ ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ జి రవి కుమార్, ఏఎల్డీఎం మధుసూదన్ రెడ్డి,కలెక్టరేట్ యూనియన్ బ్యాంకు మేనేజర్ చంద్రప్రసాద్,పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ 2వ విడత నిధులు విడుదల



**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ ద్వారా 22 వేల 217 కుటుంభాలకు 14 కోట్ల 80 లక్షల 19 వేల రూపాయలు అందిచినట్లు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో వనజకృష్ణ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా సూపర్ 6 పథకాలలో ఒక్కోటి అమలు చేస్తుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు 20 వేలు అందిస్తామని చెప్పామని మొదటి విడతలో భాగంగా రూ.7000 వేలు ప్రతి రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. అలాగే రెండో విడతలో భాగంగా రాష్ట్ర ప్రభుతం రూ.5000 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.2000 వేలు జమ చేసినట్లు తెలిపారు. గూడూరుమండలంలో 5188 మందికి రూ.3 కోట్ల 30 లక్షలు, చిల్లకూరు మండలం లో 4591 మందికి రూ.3 కోట్ల 9 లక్షలు, కోట మండలంలో 3745 మందికి రూ.2 కోట్ల 50 లక్షలు వాకాడు మండలంలో 3795 మందికి రూ.2 కోట్ల 49 లక్షలు చిట్టమూరు మండలంలో 4898 మందికి రూ.3 కోట్ల 34 లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 22217 కుటుంబాలకు రూ. 14 కోట్ల 80 లక్షల 19 వేలు అందిస్తున్నాం అన్నారు. చెప్పిన మాట ప్రకారం ఒక్కో పథకం అమలు చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వం లాగ మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. నియోజకవర్గంలో 38 లక్షల 25 వేల రూపాయల సబ్సిడీతో 226 వ్యవసాయ పనిముట్లను అందించామ, రూ.24 లక్షల 50 వేలసబ్సిడీతో 5 డ్రోన్లు అందించామని, నియోజకవర్గంలో 26, 762 ఎకరాల సాగుకు 3532 టన్నుల యూరియాను అందించామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, టీడీపీ నాయకులు శీలం కిరణ్‌కుమార్, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్‌రహీమ్, వెంకటేశ్వర్లురాజు, రాజశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మదుసూదన్‌రెడ్డి, కిషోర్‌నాయుడు, మట్టం శ్రావాణి, లీలావతి, మస్తాన్‌నాయుడు, పట్టాభిరెడ్డి, రామచంద్రారెడ్డి, చిరంజీవి, సుప్రజ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పచ్చదనంతో పరిశుభ్రంగా గ్రామాలు ఉండాలి



**వాకాడు, మేజర్‌న్యూస్:** స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా థీమ్ - 5 క్లీన్ అండ్ గ్రీన్ శిక్షణ కార్యక్రమం పై నిర్వహించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం స్త్రీ శక్తి భవనంలో ఎంపీడీవో సాయిప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్థానిక సుస్థిరాభివృద్ధి లక్షల్లో భాగంగా పచ్చదనం పరిశుభ్రంగా గ్రామాలును ఉంచుకోవాలని సూచించారు, ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ పై ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుండడంలో భాగంగా ప్రతి ఒక్కరూ గ్రామాల లోని క్లీన్ అండ్ గ్రీన్ పై ప్రత్యేక సదస్సు పాల్గొన్నారు. తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ ప్రభుత్వం లక్ష్యం స్థానికంగా ఉన్న గ్రామాలలో సు స్థిరాభివృద్ధి పై లక్ష్యాలు సాధించిందన్నారు, కార్యక్రమంలో సర్పంచులు అనిల్ కుమార్ రెడ్డి, పుల్లమ్మ, బండి వెంకట రత్నమ్మ, ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో సురేష్, ఏపీవో విజయ, కోఆర్డినేటర్ చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఝాన్సీ లక్ష్మీబాయికి ఘన నివాళులు



**గూడూరు, మేజర్‌న్యూస్:** భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా పోరాడి, భారతీయులలో స్వాతంత్ర్య కాంక్షను రేకెత్తించిన యోధురాలు, మహిళా పోరాట స్ఫూర్తికి నిదర్శనంగా నిలి చిన వీర వనిత ఝాన్సీ రాణి లక్ష్మీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహిం చిన కార్యక్రమంలో నియోజకవర్గ పిఓసి మోహన్, జనసేన పార్టీ నాయకులు భాస్కర్, నవీన్, విజయ్, సాయికిరణ్, కార్తీక్, మోహన్, లతీఫ్ మణి తదితరులు పాల్గొన్నారు.

**ఎవివిపి ఆద్వర్యంలో:** ఝాన్సీ లక్ష్మీబాయి ప్రతి మహిళ, విద్యార్థిని ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని ఏబీవీపీ పూర్వ రాష్ట్ర కార్యదర్శి మన్నూరు మల్లికార్జున పేర్కొన్నారు. శ్రీ స్వర్ణాంధ్ర భారతి జూనియర్ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి జీవితము అందరికీ ఆదర్శనీయమని, మా కళాశాలలో ఇటువంటి చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ఏబీవీపీ గూడూరు శాఖ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నిరంజన్ రెడ్డి కళాశాల డైరెక్టర్ నిరంజన్ రెడ్డి ఏబీవీపీ నగర కార్యదర్శి శివ చరణ్ మహిళా కన్వీనర్లు కీర్తన, మేఘనా సింధు సామంత్ హాసిని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ మంగళం డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా ఆర్కాట్ కృష్ణ ప్రసాద్



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఏపీఎస్ఆర్టీసీ మంగళం డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఎన్నుకోబడ్డారు.ఈ మేరకు బుధవారం స్థానిక లీలామహల్ సర్కిల్ సమీపంలోని హెూటల్ రెనెస్ట్ నందు ఉద్యోగ సంఘ నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో భాగంగా సమాజ సేవకులు,జనసేన నేత,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు,వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ గా సేవలందిస్తున్నటువంటి ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ను తమ ఎంప్లాయిస్ యూనియన్‌కు గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకున్నామని ఆర్టీసీ ఉద్యోగ సంఘ నాయకులు తెలిపారు. ఆర్కాట్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి యూనియన్ కు గౌరవ అధ్యక్షుడిగా తనను ఎన్నుకున్నందుకు ఉద్యోగ సంఘ నాయకులకు, కార్మికుల శ్రేయస్సుకోసం శక్తి వంచన లేకుండా వారి అభివృద్ధికి తలనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఏపీపిటిడి(ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ.మురుగమ్మ, జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ.మనోజ్ కుమార్,జిల్లా మాది అధ్యక్షుడు డి.గురునాథం, జిల్లా అధ్యక్షుడు జిఆర్.చంద్ర, కార్యదర్శి వి.మస్తాన్,సహాయ కార్యదర్శి ఎం. ఎస్.రెడ్డి,డిపో కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర బాబు,డిపో ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రేఖ,జి.నరేంద్ర,నాయకులు బి.రామారావు,జిఆర్.బాబు,ఎన్. భాస్కర్, గోపీనాథ్,సోనీ వెంకటేశ్వర్లు,శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో 2వ విడత అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్

**జిల్లాకు చెందిన 1,54,908 రైతు కుటుంబాలకు రూ.104.15 కోట్ల నగదు జమ చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

**రైతులకు అవసరమైన మేర యూరియా విడతల వారీగా అందిస్తాం : కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్**





**తిరుపతి బ్యూరో/నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పండుగ వాతావరణంలో జిల్లాలో అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ 2వ విడత కార్యక్రమంలో 1,54,908 రైతు కుటుంబాలకు రూ.7,000 చొప్పున రూ.104.15 కోట్ల నగదు రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం నాయుడుపేటలోని శ్రీనివాసా కళ్యాణ మండపంలో అన్నదాత సుఖీభవ – పిఎంకిసాన్ 2వవిడత నగదు జమ చేసే కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీతో కలసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్‌లి కార్యక్రమం ద్వారా రూ.20వేల ఆర్థిక సహాయంను రైతుల ఖాతాలకు మూడు విడతల్లో జమ చేసే కార్యక్రమం చేపట్టిందని, ఇందులో భాగంగా మొదటి విడతగా ఖరీఫ్ సీజన్‌లో రూ.7వేలను ఆగష్టు 2025న జమ చేసిందన్నారు. జిల్లాలో 2వ విడతగా 1,54,908 రైతు కుటుంబాలకు రూ.7వేలు చొప్పున రూ.104.15 కోట్ల నగదు రైతుల ఖాతాలకు జమ చేస్తున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కడప జిల్లా, కమలాపురం నియోజకవర్గం నుండి లాంఛనంగా ప్రారంభించారన్నారు. అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ కింద రెండు విడతలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన రైతుల ఖాతాలకు రూ.14వేలు జమ చేస్తున్నదని, జిల్లాలో రెండు విడతలు కలిపి రూ.211 కోట్లు రైతుల ఖాతాలకు జమ చేశామన్నారు. మూడవ విడతగా మిగిలిన రూ.6 వేలను సంక్రాంతి తరువాత జమ చేయడం జరుగుతుందన్నారు. నగదు జమ కాని వారు ఆందోళన చెందనవసరం లేదని, బ్యాంక్ ఖాతాలు, భూయజమాని పేరు మార్పు సమస్యల కారణంగా నగదు జమకాకపోయి ఉండవచ్చునని, లబ్ధిదారులు వీటిని సరిచూసుకోవాలన్నారు. ప్రతి రైతుకు ఎకరాకు మూడుబస్తాల చొప్పున యూరియా అందిస్తున్నామన్నారు. జిల్లాలో 20వేల మెట్రిక్‌టన్నుల యూరియా పంపిణీ లక్ష్యానికి గానూ 12.5 వేల మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామని, రైతు సేవాకేంద్రాలు, ప్రైవేట్ షాపులలో మిగిలిన 7.5వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇంకా అందుబాటులో ఉంచామన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో తగినంత వర్షపాతం నమోదైందని, జిల్లా వ్యాప్తంగా చెరువులు నీటితో కళకళడుతున్నాయని, కండలేరులో వచ్చే సంవత్సరానికి అవసరమైననీరుందని, రైతులు ఎవరూ కంగారూ పడవద్దన్నారు. కనీసం రెండు పంటలు వరి పండించుకోవచ్చునన్నారు. పంటరుణాల కింద ఖరీఫ్‌లో రూ.6,300కోట్లు ఇప్పటికే ఇచ్చామని, రాబోయే రబీసీజన్‌కు రూ.4,360కోట్లు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో సూళూరుపేట ఆర్డిఓ కిరణ్మయి, నాయుడు పేట, సూళ్లూరుపేట అగ్రికల్చర్ కమిటీ చైర్మన్‌లు ప్రవీణ్, రమేష్, బెస్త కార్పొరేషన్ చైర్మన్, చెల్లకూరు సొసైటీ చైర్మన్ కె.వి.నాయుడు, అగ్రికల్చర్ జెడి ప్రసాదరావు, నాయుడుపేట అగ్రికల్చర్ ఏడి నాగార్జునసాగర్, డిపిఎం షణ్ముగం, సూళ్లూరుపేట, నాయుడుపేట అగ్రికల్చర్ అధికారులు వీఏఓలు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



## రైతులకు ఆధునిక టెక్నాలజీపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయంలో బుధవారం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' (పీఎం కిసాన్) పథకంపై ప్రధాని నరేంద్రమోది దేశవ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రసంగించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని డైరీటెక్నాలజీ కళాశాల ఆడిటోరియంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ జేవి.రమణ, డైరెక్టర్ శోభామణి, అసోసియేట్ డీన్ గంగరాజు, డీన్ సురేష్ కుమార్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ కే సుజాత, అధ్యాపకులు, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. వీసీ మాట్లాడుతూ రైతు శ్రేయస్సు కోసం విశ్వవిద్యాలయం ఆద్వర్యంలో పరిశోధన-విస్తరణ – శిక్షణ కార్యక్రమాల ద్వారా గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రత్యక్ష ప్రసారానికి ముందుగా రైతులకు ఆధునిక టెక్నాలజీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా పాడి పెంపకం, పాల ఉత్పత్తుల తయారీ, గొర్రెల పెంపకం, నాటుకోళ్ల పెంపకం, పాడి పశుపోషణ తదితర అంశాలపై అధ్యాపకులు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ప్రత్యక్ష ప్రసారంలో ప్రధాని నరేంద్ర మోది మాటలను రైతులు ఆసక్తిగా విన్నారు.

# రైతుల కోసం ఆలోచించే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం



**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** రైతుల కోసం ఆలోచించే ఏకైక ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమని రైతుల పక్షపాతి మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ విఎం.థామస్ అన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండవ విడత అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం రైతులకు వరంలాంటిదని పంట వేసేట ప్పుడు అప్పులు చేయకుండా రైతులకు ఈ అన్నదాత సుఖీభవ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు అదేవిధంగా ఎక్కడా లేనివిధంగా మామిడి రైతులకు సబ్సిడీ ఇచ్చిన ఘనత కూడా కూటమి ప్రభుత్వందేనన్నా రు. అదేవిధంగా మన జిల్లాలో చెరుకు రైతులు అధికంగా ఉన్నారని మామిడి రైతుల లాగే చెరుకు రైతులకు కూడా సబ్సిడీ కల్పించే విధంగా చూడాలని కలెక్టర్‌ను కోరారు తరువాత కలెక్టర్ సుస్మిత్ కుమార్ మాట్లాడుతూ మన జిల్లా రైతులు వ్యవసాయంపై ఎక్కువ ఆధారపడి ఉన్నారని అదేవిధంగా పాడి రంగం పైన కూడా ఎక్కువ ఆధారపడి జీవిస్తున్నారన్నారు. దీనికి తగిన విధంగా కోల్డ్ స్టోరేజ్‌లు తేవడం వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించేం దుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మన జిల్లాకు పాల ఫ్యాక్టరీలు రాబోతున్నాయని తద్వారా పాడి రైతులకు మంచి గిట్టుబాటు ధర కలుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

**ఇలాంటి కలెక్టర్ దొరకడం మన అదృష్టం...** మన జిల్లాకు ఇలాంటి మంచి మనసు ఉన్న కలెక్టర్ దొరకడం మన అదృష్టం అని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ విఎం.థామస్ అన్నారు. ఆయన బుధవారం మండలంలో జరిగిన అన్నదాత సుఖీ భవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు సామాన్యులు కలెక్టర్‌ను కలవా లంటే ఎన్నో ఇబ్బందులు పడే వారిని ఇప్పుడు ప్రతి సామాన్యుడికి కలెక్టర్ అందుబాటులో ఉండి సొంత మనిషిలా వారి సమస్యను పరిష్కరిస్తున్న వ్యక్తి మన కలెక్టర్ సుస్మిత్ కుమార్ అన్నారు కొద్దిరోజుల క్రితం తీవ్ర వర్షాలతో నియోజక ర్గంలో దాదాపు 10 ఇండ్లు ధ్వంసం అవడంతో సమస్యను వెంటనే తెలుసుకొని పది రోజుల్లోపు వారికి 50వేల రూపాయలు చెక్కును అందించిన ఘనత మన కలెక్టర్ దేనిని ఆయన అన్నారు. తరువాత గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి నియోజకవర్గాన్ని అభివృద్ధికి



## కూరపాటి శంకర్ రెడ్డి సహకారంతో

# రాయల చెరువు బాధితులకు గ్యాస్ స్టవ్‌లు పంపిణీ

**కలత్తూరు గ్రామంలో లక్కీస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 500 గ్యాస్ స్టౌలు వితరణ**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** కెవిబి.పురం మండలంలో నవంబర్ 5న అనుకోని ఉపద్రవం రాయల చెరువు కట్ట తెగిపోవడంతో కళత్తూరు గ్రామంతో సహా మరో మూడు గ్రామాలు నీటిమునిగి అక్కడ ప్రజలు నిరాశ్రయులైన విషయం తెలిసిందే. ఆ సమయంలో సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని సొంత నిధులతో 500మందికి పైగా భోజనం, మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. అనుకోని ఉపద్రవం వలన ఇబ్బంది పడుతున్న అక్కడ గ్రామస్తుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకున్న కూరపాటి శంకర్ రెడ్డి తన సహకారంతో లక్కీస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జిల్లా అధ్యక్షులు నరసింహయాదవ్‌తో కలిసి బుధవారం కలుత్తూరు గ్రామంలో సుమారు 500 మందికి గ్యాస్‌స్టవ్‌లను పంపిణీ చేశారు. రాయలచెరువు కట్టతెగి నిరాశ్రయులైన వారికి లక్కీస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయం అందించాలని శంకరన్న అభ్యర్థన మేరకు 500 గ్యాస్ స్టవ్‌లను బాధితులకు అందజేసినట్లు లక్కీస్ చారిటబుల్ ఫౌండర్స్ సాయిరాం మరియు త్రిపురలు తెలిపారు. ఈ నేల 5న కేవీబీపురం మండలంలో రాయల చెరువు తెగి నీట మునిగిన గ్రామాల విపత్కర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని తన విన్నపం మేరకు లక్కీస్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్స్ సాయిరాం, త్రిపుర ఉదార స్వభావంతో చేసిన సహాయానికి కూరపాటి శంకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేసారు.



# కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి : ఎమ్మెల్యే పులివర్తి నాని



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం రైతుల పచ్చిపాత్యాన్ని ఎమ్మెల్యే పులువర్తి నాని అన్నారు బుధవారం రాయల్ చెరువు సమీపంలోని ముత్యాలమ్మ ఆలయంలోని కళ్యాణమండపంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ యోజన నిధులు విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ముత్యాలమ్మకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను మాట తప్పకుండా అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా రూ.7వేలు రైతులు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రైతులు వాణిజ్య పంటలుసాగు చేసి ఆదాయాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. రైతుల ఆదుకోవడానికి తోతాపూరి రైతులకు సబ్సిడీ అందించడం జరిగిందన్నారు. యూరియా కొరత నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని కృషిని ఎంపి దగ్గుమళ్ల ప్రసాద రావు కొనియాడారు. రాయలచెరువు అభివృద్ధికి రూ.150కోట్లను మంజూరు చేయించడానికి ఎమ్మెల్యే కృతనిచ్చయంతో ఉన్నారన్నారు. మహిళలకు తల్లికి వందనం స్త్రీశక్తి పథకం ఉచిత గ్యాస్ పథకాలు అందించడం జరిగిందన్నారుజ అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించడానికి కృషిచేస్తామన్నారుజ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి టిడిపి చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు సిఆర్.రాజన్ ఎంఎంఎస్ చైర్మన్ చినబాబు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రామ్మోహన్ మాజీ ఎంపీపీ కేశవ నాయుడు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే రైతులు అధిక అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

**పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ రెండవ దఫా నిధులు విడుదల**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రైతు బిడ్డ, రైతుల కష్టాలు తెలిసిన



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వంలోనే రైతులకు మంచి జరుగుతుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్‌యోజన రెండవదఫా నిధులు విడుదల కార్యక్రమం బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టకాలంలో రైతులను ఆదుకున్న చరిత్ర తెలుగుదేశం పార్టీదే అన్నారు. జిల్లాలో మామిడి రైతులకు రూ.4 గిట్టుబాటు ధర కల్పించిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందని, మామిడిగుజ్జు పరిశ్రమల నుంచి రావాల్సిన బకాయిలను కచ్చితంగా రైతులకు ఇప్పిస్తామన్నారు. ప్రస్తుత సీజన్లో రైతులకు పెట్టుబడిగా అన్నదాత సుఖీభవ ద్వారా రూ.5వేలు, పిఎం కిసాన్ యోజన ద్వారా రూ.2వేలు అందిస్తున్నట్లు చెప్పారు. చిత్తూరు నియోజకవర్గంలో మొత్తం 20,326మంది రైతులకు రూ.7.46కోట్ల నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో వ్యవసాయానికి మంచి రోజులు వస్తాయని, కార్పొరేట్ స్థాయిలో వ్యవసాయం చేసేలా పరిస్థితుల్లో మార్పు వస్తుందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు రైతులను పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వంలో రైతులకు యంత్ర పరికరాలు, పనిముట్లు అందించిందన్నారు. కార్యక్రమంలో భాగంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన పథకాల ప్రారంభోత్సవాన్ని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రసంగాన్ని ప్రత్యక్షంగా రైతులు తిలకించారు. అనంతరం రైతులకు మెగా చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, టౌన్ బ్యాంక్ చైర్మన్ రమేష్ నాయుడు, చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ వెంకటేష్ యాదవ్, నాయకులు చంద్ర ప్రకాష్, సురేంద్ర కుమార్, అట్లూరి శ్రీనివాసులు, చిట్టిబాబు, సుబ్బానాయుడు, రఘు, జయచంద్ర నాయుడు, ప్రతాప్ నాయుడు, బాలాజీనాయుడు, రైతు సంఘం నాయకులు, ఉమ్మడి పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# వైభవంగా అమావాస్య రుద్రాభిషేక పూజలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** కార్తీక మాసంలో వచ్చే చివరి అమావాస్యాన్ని పురస్కరించుకుని బుధ



వారం వాకాడు మండలం తూపిలిపాళెం సముద్రతీరంలో శివునికి రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించారు. కొండాపురం భీమేశ్వరస్వామి ఆలయ పండితులు కుందుర్తి సుధాకరశర్మ ఆధ్వర్యంలో పలువురు వేద పండితులు మట్టితో చేయబడిన పార్ధివ శివ లింగానికి రుద్రాభిషేకం, వివిధరకాల పూజలు నిర్వహించారు. అనంతరం మత్స్యకార గ్రామ పెద్దలు' శివలింగాన్ని సముద్రతీరంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ పూజలకు తిరుపతి, నెల్లూరు' జిల్లాల నలు మూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించారు. గత 16ఏళు ్లగా ఈతరహా పూజలు సముద్ర తీరంలో నిర్వహిస్తున్న ట్లు సుధాకరశర్మ తెలిపారు. ఉదయం నుంచి భక్తులు, మహిళలు ఉపవాసాలతో సముద్ర తీరంలో భక్తి స్నానాలు ఆచరించి తీరంలో దోష నివారణ, అమావాస్య పూజలు చేశారు. వాకాడు సిఐ హుస్సేన్ బాషా, ఎస్ఐ నాగబాబు సముద్ర సందర్శించి తీరని సందర్శించి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాపులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.





# ఆదాయం లేకున్నా... ఆర్థిక ఇబ్బందులున్నా...
# అన్నదాతలను ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం.. ఎమ్మెల్యే

**మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ.25.83 కోట్ల చెక్కును రైతన్నలకు పంపిణి చేసిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి**

**పండుగ వాతావరణంలో అన్నదాత సుఖీభవ రెండో విడత పంపిణి కార్యక్రమం**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, ఎటువంటి ఆదాయం లేకున్నా



అన్నదాతలకిచ్చిన మాటకు కట్టుబడి రైతన్నలను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటున్నదని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జరిగిన అన్నదాత సుఖీభవ రెండో విడత పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేపట్టి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ శాఖా అధికారులు కార్యక్రమ ఉద్దేశ్యాన్ని వివరించగా పలువురు వక్తలు ప్రశంగించారు. తదనంతరం ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం నియోజకవర్గంలోని పలమనేరు మండలానికి చెందిన 5478 మంది రైతులకు రూ. 3.53 కోట్లు, బైరెడ్డిపల్లి మండలంలోని 7983 మంది రైతులకు రూ.5.26 కోట్లు, పెద్దపంజాణిలో 7553 మంది రైతులకు రూ. 5.06 కోట్లు, వి. కోటకు గాను 9903 మందికి రూ. 6.59 కోట్లు, గంగవరం మండలానికి సంబంధించి 7451 మంది రైతులకు గాను 5.37 కోట్లకు చెందిన మొత్తం రూ.25.83కోట్ల చెక్కును ఆయన రైతులకు పంపిణి చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ రోజు రైతన్నల ఖాతాలో నగదు జమ కావడం ఆనందించదగ్గ విషయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి రైతులను అన్ని విధాలా ఆదుకుంటున్నామన్నారు. తమది రైతు ప్రభుత్వం అని చెప్పుకొనే వైకాపా గత ఐదేళ్లలో రైతులకు చేసిందేమి లేదని పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు అన్నదాత సుఖీభవ సొమ్ములు వేయడమే గాక నేడు సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు, యంత్రపరికరాలు అందించి వారికి చేయూతనిస్తూ ఈ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్‌వి బాలాజీ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్, సోమశేఖర్ గౌడ్, ఆనంద్, నాయకులు సుబ్రహ్మణ్యం గౌడ్, ఖాజా, నాగరాజులతో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దిలీప్ కుమార్, సింగిల్ విండో అధ్యక్షులు, కౌన్సిలర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు, అగ్రికల్చర్ ఆఫీసర్లు సంధ్యా, రఖీభా, హేమలత, అప్పోజీ, గీతా కుమారి,



ని రి క ల్చ ర్ ఆఫీసర్‌ఫిరోజ్ భాషా పాల్గొన్నారు.

# నేడు, రేపు రాష్ట్రపతి తిరుపతి జిల్లా పర్యటన

**రిహార్సల్‌లో భాగంగా ముందస్తు భద్రత ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్, ఎస్పీ**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేడు, రేపు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుపతి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం రేణిగుంట ఎయిర్పోర్ట్ నుండి తిరుచానూరు, తిరుమల పద్మావతి అతిథి గృహం, రాంభగీచ్చా, శ్రీవరాహస్వామిని ఆలయం, శ్రీవారి ఆలయం వరకు రిహర్సల్ చేశారు. అనంతరం టీటీడీ అడిషనల్ ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, విజిలెన్స్ అధికారులతో కలసి భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటించు ప్రాంతాలను కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి లోపాలు లేకుండా భారత రాష్ట్రపతి పర్యటను విజయవంతం చేయాలని విధులు కేటాయించిన అధికారులందరిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిటిడి, విజిలెన్స్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల సేవలు ప్రశంసనీయం

**జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 33వ ఆవిర్భావ దినోత్సవంలో టిడిపి నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేష్ చౌదరి, పచ్చప్ప**

**జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వలు సానుకూలంగా స్పందించాలి**

**రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీపతి**



**చిత్తూరు, మేజర్‌న్యూస్:** సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం అని అభివృద్ధిలో వారి పాత్ర ప్రశంసనీయమని తెలుగుదేశం పార్టీ చిత్తూరు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేష్ చౌదరి, పచ్చప్పలు పేర్కొన్నారు. బుధవారం జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ 33వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నగరంలోని స్థానిక రాస్ స్వచ్ఛందసేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బుద్ధిమాంద్య వృద్ధాశ్రమంలో ఆవిర్భావ దినోత్సవాన్ని సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాన్‌బాబు, ఫిరోజ్‌బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులు నగరపార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేష్ చౌదరి, పచ్చప్పల చేతుల మీదుగా భారీ కేక్‌కట్ చేసి ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానంతోపాటు పండ్లు, బ్రెడ్లు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో నాలుగవ స్తంభమైన పాత్రికేయుల భూమిక ప్రశంసనీయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఏవిషయం జరిగిన తక్షణం ఆ విషయాలను ప్రజల, ప్రభుత్వ, పాలకులదృష్టికి తీసుకొచ్చి కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అలాంటి జర్నలిస్టులకోసం ఏర్పడిన జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 32 సంవత్సరాలు పూర్తి చేసుకుని 33వ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం జర్నలిస్టులపక్షమని చిత్తూరు నియోజకవర్గంలో జర్నలిస్టులు ఏ కార్యక్రమం చేపట్టిన ఆ కార్యక్రమానికి చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత యంగ్ అండ్ డైనమిక్ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ పూర్తి సహాయకారాలను అందిస్తున్నారన్నారు. జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకార్యదర్శి లక్ష్మీపతి మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న తమ సమస్యలపట్ల ప్రభుత్వాలు సాను కూలంగా స్పందించి మా సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధిలో అనేక మార్పులు జరుగుతున్నట్లే పాత్రికేయుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోందని నేటికీ సొంత గృహాలు లేకుండా ఉన్న జర్నలిస్టులు వివిధ సంఘాల్లో ఉన్నారని జర్నలిస్టు సంఘాలు కోరుతున్న గృహనిర్మాణాలను అలాగే సకాలంలో అక్రిడియేషన్ల జారీ, జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని జర్నలిస్టులకు సంబంధించి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు గట్టిగా కృషిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నాయకులు జ్ఞానప్రకాష్, కర్ణ, ఈశ్వర్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, కంద స్వామి, లోకేష్, స్వచ్ఛంద సేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం, పచ్చధనంపై శిక్షణ



**తడ, మేజర్‌న్యూస్:** స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉప సర్పంచులు కు పారిశుధ్యం, పారిశుద్ధ్యం, పచ్చదనం పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగినది. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి హాబిటేషన్ లొ ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను సేకరించి ఎస్ డబల్యూ పి సి సెంటర్ కు తరలించవలెనని.ప్రతి కుటుంబం మరుగుదొడ్లను కలిగి ఉండి వాటిని ఉపయోగించేటట్లు చూడవలెనని. ప్రతి గ్రామ పంచాయతీ ఓడిఎఫ్ సాదించాలని మరియు ఘన, ద్రవ వ్యర్తాల నిర్వహణను శాస్త్రియ పద్దతిలో నిర్వహించాలని ప్రతి పంచాయతీ లొ గల ప్రభుత్వం భూములలో, కార్యాలయం లలో మొక్కలు నాటాలని చెరువు గట్లు మీద కూడా మొక్కలు నాటి వాతావరణం సమతుల్యతను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడ మండల పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కావలి వారి పల్లెలో కార్తీక వన మహోత్సవం



**పాకాల మేజర్ న్యూస్:** మండలం కావలి వారి పల్లి పంచాయతీలో బుధవారం కార్తీక వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాకాల మండలం సింగల్ విండో చైర్ పర్సన్ కృష్ణమనేని సావిత్రి విచ్చేసి అల్లనేరేడు చెట్లను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని, ప్రతి ఒక్కరు చెట్లు నాటి కాలుష్యాన్ని నివారించాలని తెలియజేశారు. ఈ వన మహోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ చంగల్ రాయులు, అటవీశాఖ అధికారులు కె.భారతి, కె. సుభాషిణి, గీత, జమునరాణి , సచివాలయ సిబ్బంది, స్కూల్ టీచర్స్, గ్రామస్తులు పాల్గొనారు.

## అంతర్జాతీయ పురుషుల దినోత్సవం



**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలో కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ భారతీయ సంస్కృతి, సంప్రదాయలకు అద్దం పటే లాగా ఉంటుంది. నవంబర్ 19తేదిన అంతర్జాతీయ పురుషుల దినోత్సవం ను హెచ్.యం కం ప్రిన్సిపాల్ ఎ.పి.లలిత ఆధ్వర్యంలో మహిళ టీచర్స్ జరిపించినారు. పాఠశాల చివరి 30నిముషంలో పురుష ఉపాద్యాయులకు బట్టలు పెట్టి,గిఫ్ట్,స్వీట్స్ ఇవ్వడం. జరిగింది.హెచ్ యం.లలిత మాట్లాడుతూ రోజు వారి ప్రత్యేకత ఏమిటి,చరిత్రలో రోజు వారి ప్రాముఖ్యతను విద్యార్దులు తెలుసుకోవడం వల్ల లోక జ్ఞానం, దేశ ప్రపంచ విషయాలు చక్కగాతెలుసుకొని,పెద్దల పట్ల, తోటి వారిపట్ల గౌరవ, మర్యాదలు, క్రమశిక్షణతో మెలిగే అవకాశం మొండుగా ఉంటుంది అని ఆమె అన్నారు. ఈసందర్భంగా ఇన్ చార్జి భాస్కర రెడ్డి, సీనియర్ ఉపాద్యాయులు కనకాచారి, ఈలాంటి విన్నూత్న కార్యక్రమం ద్వారా ఉపాద్యయులు విద్యార్థులు స్నేహ పూరిత వాతావరణం లో చక్కని విద్యాభాసం నిరంతరం జరుగుతుంది సంయుక్తగా తెలిపారు. అనంతరం 17మంది పురుష ఉపాధ్యాయులను సత్కారించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర రెడ్డి, కనకాచారి, మధుసూధన్, మధన్ మోహన్ రెడ్డి,దామోదర రెడ్డి, సుధాకర్, మహేష్ షణ్మగం, చిన్నదొరై, రాకేష్ రం గనాధం,చిట్టి బాబు, నాగభూషణం, రాజా,శరత్, హేమంత్, ఆషా, కె.భారతి, మంజుల,మంజులత,భారతి, రాజేశ్వరి, రమాదేవి, కుమారి,అక్తర్, షర్మిల, హేమాకుమార్ పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం



**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట మ(ర్రి)గుంట గ్రామంలో రాష్ట్రీయ సేవా సమితి (రాస్) మరియు మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. రాస్ ప్రధాన కార్యదర్శి డా. వెంకటరత్నం ఆదేశాలతో ఈ పశు వైద్య శిబిరంలో, 29చిన్న దూడలకు నట్టల నివారణ మందును, 9 పశువులకు గర్భకోస చికిత్సను అలాగే 24 పశువులకు సాధారణ చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 62 పశువులకు,దూడలకు పిడుదులు, గోమార్లు, దోమలు పోవడానికి బోటాక్స్ మందులు స్ప్రే పట్టించారు.అనంతరం డా.అనూష మాట్లాడుతూ, పశువులకు తీసుకోవలసిన జాగ్రత్తలు,, అలాగే పశువులకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులకు సంబంధించిన జాగ్రత్తలు గురించి తెలియజేసినారు. తదుపరి పశువులకు అవసరమైన ఒక కిలో మినరల్ మిక్సర్ ప్యాకెట్లు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో రాస్ అధికారులు రవి, రామాంజులు, శంకరయ్య, జ్యోతి, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ఖాజీ ఫకృద్దీన్



**పలమనేరు మేజర్ న్యూస్** : పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని బైరెడ్డిపల్లి మండలానికి చెందిన ఫకృద్దీన్ ఖాజీ బుధవారం సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. బైరెడ్డి పల్లి మండలం కడపనత్తం గ్రామానికి చెందిన హిదయతుల్లా కుమారుడైన ఫకృద్దీన్ ను ఖాజీగా నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయి. బైరెడ్డి పల్లి మండలంలోని 17 మసీదులకు తనను ఖాజీగా నియమించి ప్రభుత్వానికి సిఫార్సు చేసిన ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాజా పీర్, ఇమామ్ సాబ్, పాల్ రసూల్ భాషా, హఫీజ్ హుస్సేన్, ఇబ్రహీం, అసీఫ్ తదితరులున్నారు.

# 12 ఎర్రచందనం దుంగలు.. కారు స్వాధీనం

### - ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** నాయుడుపేట సమీపంలోని బోధనం టోల్ ప్లాజా వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో 12ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. రవాణాకు ఉపయోగించిన కారు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ సుబ్బారాయుడు కార్యాచ రణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ అధ్వ ర్యంలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశక త్వంలో ఆర్ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఆర్ఎస్ ఐలు సి. వినోద్ కుమార్, కేఎస్కే. లింగాధర్ టీమ్‌లు మంగళవారం నాయుడుపేట చేరుకుని, గూడూరు, రాపూరు అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టారు. బుధవారం తెల్లవారు జామున కడివేడు ఫారెస్ట్ బీటు పరిధిలోని బోధనం టోల్ ప్లాజా వద్ద వాహ నాలను తనఖీ చేయసాగారు. ఒక వాహనం పోలీసులను చూసి కొద్ది దూరంలోనే ఆపి, అందులోనుంచి ఇద్దరు వ్యక్తులు కారు దిగి పారిపోవడాన్ని టాస్క్ ఫోర్సు సిబ్బంది గమనించారు. వెంటనే వారిని వెంబడించి పట్టు కుని కారులో తనిఖీ చేశారు. కారులో 12ఎర్ర చందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని తమళనాడులోని వేలూరు జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. వారిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. వారిని డీఎస్పీ వీ.శ్రీనివాస రెడ్డి, ఎసీఎఫ్ జె. శ్రీనివాస్ విచారించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అలిపిరిలో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం టికెట్లు 10 రోజుల పాటు రద్దు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు అలిపిరిలో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం టికెట్లను రద్దు చేస్తూ టిటిడి నిర్ణయం తీసుకుంది.ఈ విషయాన్ని గమనించి భక్తులు సహకరించాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

## ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నేటి పోటీ ప్రపంచంలో పురుషులతో దీటుగా మహిళలు ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాలలో రావాలని పద్మావతి మహిళా వర్సిటీ సహాయ ఆచార్యులు డాక్టర్ డి.యువశ్రీ, డాక్టర్ పి.మాధవి, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు, ఇంపాక్ట్ క్లబ్ రీజనల్ ప్రెసిడెంట్ తహసున్నిస బేగం పిలుపునిచ్చారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు అన్నమయ్య కూడలిలోని గ్రంథాలయ అధికారి జే శివ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేసి ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేశారు.ఈ కార్యక్రమంలో బి.సి హాస్టల్ వార్డెన్ కె.రాధా రాణి, ఎన్.మునిలక్ష్మి, మహిళా పాఠకులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డిసెంబర్ 1 ఘనంగా గీతా జయంతి వేడుకలు

### - భగవద్గీత కంఠస్థ పోటీలు.. విజేతలకు బహుమతులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణం లోని ట్రావెల్స్ బంగాళా రోడ్డు లోని శ్రీ సుజ్ఞానానంద ఆశ్రమం లో డిసెంబర్ 1వ తేదీన గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు గురుప రంపర శ్రీశ్రీశ్రీ తత్వవిదానంద సరస్వతి శిష్యులు శ్రీశ్రీశ్రీ ప్రజ్ఞానానంద సరస్వతి వెల్లడించారు. బుధవారం సుజ్ఞానంద ఆశ్రమంలో ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు, నిర్వాహకులు వివి రాజేంద్రకుమార్, చంద్రశేఖర్, మురుగేష్, శివభూషణమ్మ లతో కలిసి స్వామీజీ గీతా జయంతి సందర్భంగా నిర్వహించే శ్రీమద్ భగవద్గీత కంఠస్థ పోటీల వివరాలను తెలిపారు. గీతా జయంతి రోజున 3 సంవత్సరాల నుండి 8 సంవత్సరాల లోపు వారికి 15వ అధ్యాయం పురుషోత్తమప్రాప్తియోగంపై కంఠస్థ పోటీలు ఉంటుందన్నారు.ఈ పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ఉంటాయన్నారు. భక్తాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి గీతా జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, శివశంకర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## 10 వేలు ఆర్థిక సహాయం

**కుప్పం, మేజర్‌న్యూస్:** స్థానిక కొత్తపేట 14 వార్డుకు చెందిన ఇందిర కాలనీలో కాపురం ఉండు పేద దళిత మహిళ పాపమ్మ అనారోగ్యంతో నిన్నటి రోజు మృతి చెందారు.కొత్తపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జి అప్పు ముకేష్, రాహుల్ (సుజి) లు ఆమె మట్టి ఖర్చులకు గాను 10 వేల రూపాయలు ఆర్థిక సహాయంను వారి కుటుంబానికి అందజేసారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు రాహుల్ (సుజి),15వ వార్డు పార్టీ అధ్యక్షులు టి.సుకుమార్ ,ఆలగేష్, అచ్చిదన్, గ్రామ పెద్దలు మునియప్ప, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ స్పాట్ అడ్మిన్ల గడువు పొడిగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ, ఎయిడెడ్, టీటీడీ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి ఉన్నత విద్యామండలి కేటగిరీ–బీ కింద స్పాట్ అడ్మిషన్లకు గురువారం వరకు అనుమతినిచ్చింది. కానీ డిగ్రీ కళాశాలల్లో ఆశించిన రీతిలో ప్రవేశాలు జరగకపోవడంతో మరో మారు స్పాట్ అడ్మిషన్లు ఈనెల 22వ తేదీవరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఆసక్తి, అర్హతగల విద్యార్థులు స్పాట్ అడ్మిషన్ల కొరకు తమకు అనుకూలమైన కళాశాలల్లో ఒరిజినల్ ధృవపత్రాలతో సంప్రదించి ప్రవేశాలు పొందాలని అధికారులు సూచించారు.

**22వరకు డిగ్రీ పరీక్షల ఫీజుకు గడువు :** ఎస్వీయూ పరిధిలోని అన్ని డిగ్రీ కళాశాలల్లో మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు ఈ నెల 22వ తేదీలోపు పరీక్ష ఫీజు చెల్లించాలని వర్సిటీ అధికారులు కళాశాలల యాజమాన్యాలకు ఉత్తర్వులు జారీ చేశారు. రూ.3వేల అపరాధ రుసుముతో ఈనెల 24వరకు ఫీజు చెల్లింపునకు అవకాశం ఉందని ఆ ప్రకటనలో తెలిపారు. సంబంధింత కళాశాలలు విద్యార్థులను అప్రమత్తం చేయాలని సూచించారు.

## అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో రాజా కుమార్ స్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో బుధవారం జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమాన్ని అంగన్వాడి సూపర్వైజర్ రోజా రమణి ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లా డుతూ బాలల హక్కులు బాలల సంరక్షణ,బాలల దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటే సమాజంలో పౌలుగా గుర్తింపు పొందచ్చన్నారు. రాజ్యాంగంలో హక్కులు కల్పించినట్లే బాలలు కూడా హక్కులు చట్టాలు కల్పించారని గుర్తు చేశారు. బాలలకు విద్య స్వేచ్ఛ రక్షణ కల్పించే విధంగా చట్టాలున్నాయన్నారు చక్కగా చదువుకుంటే సమాజంలో మంచి విద్యార్థులుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి రమ్య సరిత వాణి అంగన్వాడి కార్యకర్తలు మమతా తేజ స్వర్ణలత వాహిద వసుంధర విద్యార్థిని విద్యార్థులు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వమిత్వా సర్వే ను సద్వినియోగం చేసుకోవాలి

### – ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండలంలో జరుగుతున్న స్వమిత్వా సర్వే ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని పూడేరూ సచివాలయంలో జరిగిన స్వమిత్వా గ్రామసభలో పాల్గొన్న ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి మాట్లాడుతూ గ్రామ కంటాలలో ఇల్లు నిర్మించుకున్న వారికి రెవెన్యూ అధికారులు స్వమిత్వా కార్యక్రమం లో సర్వే చేసి హక్కు పత్రాలు ఇవ్వనున్నారని తెలియజేశారు.ప్రజలు రెవెన్యూ అధికారులకు అందుబాటులో ఉండి,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పూడేరు సర్పంచ్ శాంతమ్మ,సెక్రటరీ శేఖర్,మండల సర్వేయర్,పలువురు అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10 లక్షల విరాళం



**తిరుమల, మేజర్ న్యూస్:** తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన డార్లింగ్ క్లాసిక్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ సంస్థ డైరెక్టర్ మురళి వెంకటసుబ్బు అనే భక్తుడు బుధవారం టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10 లక్షలు విరాళం అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు డీడీని అందజేశారు.

## కైలాస దామంకు అపన్న హస్తం

**– క్రాకర్స్ అసోసియేషన్ లక్ష రూపాయలు విరాళం**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని రెడ్డివారి పల్లి సమీపంలో నిర్మిస్తున్న కైలాస దామం అభివృద్ధి కొరకు లక్ష రూపాయలను తిరుపతి కాకర్స్ అసోసియేషన్ నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నానిని కాకర్స్ అసోసియేషన్ నాయకులు కలిసి తమ విరాళాన్ని చెక్కు రూపంలో అందించారు. చంద్రగిరి నియోజ కవర్గంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, కైలాస దామం ఏర్పాటు కోసం మా వంతు సాయంగా లక్ష రూపాయల విరాళం అందిస్తున్నామని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాకర్స్ అసోసియేషన్ నాయకులను ఎమ్మెల్యే పులివర్తి నాని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు రమేష్ రెడ్డి, ఉగ్రహణం గురు, పలువురు టిడిపి నాయకులు, కాకర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## రైతులు సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత రైతులు అకౌంట్లో 7 వేల రూపాయలు జమ చేసే కార్యక్రమాన్ని నియోజకవర్గం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రెడ్డి వారి గురువారెడ్డి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పాల్గొని రైతులకు ముఖ్యమంత్రి వారిలో నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించి అదే విధంగా ఈరోజు 7 వేల రూపాయలుని రెండో విడత కేంద్ర ప్రభుత్వం 2000 రాష్ట్ర ప్రభుత్వం ఐదువేల రూపాయలను జమ చేస్తున్న విషయాన్ని రైతులు సభలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చదివించాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని కార్వేటినగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ని శోభారాణి కోరారు. బుధవారం మండలంలోని ఆళ్ళమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందని, దీనిని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ప్రాథమిక విద్య గురించి వివరించారు. ప్రభుత్వం అందించే పోషకాహారాలు గురించి విద్యార్థులకు వివరించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి విపులంగా విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారిని కలిసిన ఐఎంఎస్‌ప రాష్ట్ర కమిటీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** బుధవారం డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రంజిత్ భాష ను ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అవ్వారు శ్రీనివాసులు అసోసియేషన్ నాయకులతో వెళ్లి విజయవాడలోని ఆయన కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పైన రంజిత్ భాషకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వినతి పత్రం అందుకున్న అధికారి రంజిత్ భాష సమస్యలను పరిష్కరించడానికి తప్పక తన వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్, గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసరాజు, కార్యదర్శి మల్లికార్జున రాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## మొదటి ఘాట్‌లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామికి వైభవంగా ప్రత్యేక అభిషేకం





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని అలిపిరి నడకమార్గం లో వెలసివున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి బుధవారం ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. పవిత్ర కార్తీక మాసంలో స్వాతి తిరు నక్షత్రం సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి ఆలయంలో మూలమూర్తికి ఉదయం పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపులతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదాలు వితరణ చేశారు. అనంతరం అడిషనల్ ఈవోను శ్రీవారి ఆలయ పోటు పేష్కార్ శ్రీ మునిరత్నం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇతర టీటీడీ అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## నగర పాలక పరిధిలో ప్రతి ఇంటి వద్ద చెత్త సేకరణ పక్కాగా చేపట్టండి : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రతి ఇంటి వద్ద తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరణ చేయాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఉదయం 39వ వార్డు చెన్నారెడ్డి కాలనీ లో కార్పొరేటర్ పునీత, అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. చెత్త సేకరణ ప్రతి రోజూ జరుగుతోందా? వాహనం వస్తోందా అని అడిగి తెలుసుకున్నారు. కాగా వర్షాల వలన రోడ్లు చాలా వరకు పాడై పోయాయి బాగు చేయాలని కార్పొరేటర్, ప్రజలు కమిషనర్ ను కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి ఇంటి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని, ప్రజలు చెత్త ను మీ ఇంటి వద్దకు వచ్చే సిబ్బందికి అందించాలని తెలిపారు. కాలువలు, వీధుల్లో చెత్త లేకుండా శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పాడై పోయిన రోడ్లను మరమ్మతులు చేయిస్తామని, గుంతలను వెంటనే పూడ్చాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ లు వెంకట ప్రసాద్, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాలపై తల్లులకు అవగాహన సదస్సు



**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేటలోని సూకల పాళెం అంగన్వాడి కేంద్రంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు సూళ్లూరుపేట ప్రాజెక్ట్ సిడిపిఓ జ్యోతీ కిరణ్ పర్యవేక్షణలో బుదవారం బాల్య వివాహాలపై తల్లులు, పిల్లలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి తండ్రులు ఆడ పిల్లలను కూడా మగ పిల్లలతో సమానంగా చదివించాలని అన్నారు. చదువు తరువాత ఉద్యోగం ఆ పైన ఆడబిడ్డలకు పెళ్లి సంబంధాలు చూడాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు చేసి మా భాధ్యత తీరిపోయిందని అనుకుంటారు. కాని తరువాత వాళ్ళు పడే కష్టాలు అంతా ఇంతా కాదని అన్నారు. ఆడపిల్లలకు వయస్సు 18 సం॥ నిండిన తరువాతే వివాహాలు చేయాలని ఆలా కాకుండ మైనర్ బాలిక వయస్సులో వివాహాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. చిన్న వయస్సులో పెళ్లి చేస్తే అప్పుడు ఆ అమ్మాయికి గర్భం , తరువాత కాన్పు, సమయంలో వాళ్ళు పడే భాదలు వర్ణనాతీతం . దీంతో తల్లి బిడ్డకి క్షేమం కాదని అన్నారు. అంతే కాకుండా పుట్టే బిడ్డలకు మానసిక స్థితి సరిగా లేక తల్లికి రక్తహీనత లాంటి వ్యాదులు వస్తాయని వీటిని తల్లి తండ్రులు దృష్టిలో ఉంచుకుని తప్పని సరిగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ మనుష సింగ్, అంగన్ వాడి కార్తలు, తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## నాది సుబ్రమణ్యం నాయుడుది రామ లక్ష్మణ బంధం

**– సుబ్రమణ్యం నాయుడును ఎన్నటికీ మర్చిపోలేను**

**– ఎమ్మెల్యే పులివర్తి నాని**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నాది, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడుది రామలక్ష్మణ బంధమని, తాను ఎప్పటికీ సుబ్రహ్మణ్యం నాయుడును మరువలేనని వారి కుటుంబానికి అండగా ఉంటానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. మండలంలోని పనపాకంలోని సుబ్రమణ్యం నాయుడు ఇంట ఆయన త్రైమాసిక పూజలలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని బోరున విలపించారు. తాను తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా చంద్రగిరి నియోజకవర్గంలో అడుగుపెట్టిన రోజు నుంచి, మంచి సోదరుడుగా నన్ను ఆదరించారని ఆయనను ఎన్నటికీ మరిచిపోలేనని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన చిత్రపటం ముందు బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. సొంత కుటుంబ సభ్యుడి చనిపోయిన రీతిలో ఆయనకు బట్టలు పెట్టి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు చంద్రగిరి మండలంలో తెలుగుదేశం పార్టీ పటిష్టంగా ఉందంటే దానికి సుబ్రమణ్యం నాయుడు లాంటి కార్యకర్తలేనని తెలిపారు. పార్టీ అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న పార్టీ కోసం ఎనలేని కృషి చేసిన వ్యక్తి ఆయన అని కొనియాడారు. సుబ్రహ్మణ్యం నాయుడు సతీమణి ముని లక్ష్మి, కుమార్తెలకు తమ కుటుంబం ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొండూరు ప్రవీణ్ కుమార్, రమేష్, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు బంధువులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కన్నా..కార్పొరేట్ల క్షేమమే ముఖ్యమా?

**: మాజీ ఎమ్మెల్యే డా.సునీల్**



**యాదమరి, మేజర్‌న్యూస్:** పేదల సంక్షేమం కన్నా కార్పొరేట్ల క్షేమమే ముఖ్యమా ...అని పూతలపట్టు వైఎస్సార్సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డా.సునీల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు మనోహర్ అధ్యక్షతన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌ఏ మాట్లాడుతూ నిరంతరం పేదల సంక్షేమంపై పరితపించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మెరుగైన వైద్య సేవలతో పాటు, పేద విద్యార్థుల వైద్య విద్యను అభ్యసించాలన్న మనోవాంచను నెరవేర్చడానికి నడుం బిగించారు. అందులో భాగంగానే రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక ప్రభుత్వ వైద్య కళాశాలను తీసుకు వచ్చారు. కానీ చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో 17 మెడికల్ కాలేజీలను పూర్తిగా నిర్వీర్యం చేయుటకు కుట్ర పన్నుతోందని అన్నారు. జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు మనోహర్ మాట్లాడుతూ..ప్రజానేత, సంక్షేమ పథకాల సృష్టికర్త అయిన వైఎస్ జగన్.. ప్రపంచాన్ని వనికించి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన మహమ్మారి కరోనా సమయంలో కూడా పేదలకు మెరుగైన వైద్యం అందించి ప్రాణ నష్టాన్ని తగ్గించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయరెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ లలితా థామస్, రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శుల అమర్నాథ్ రెడ్డి, నాగశంకర్ రెడ్డి, యాదమరి, ఐరాల, నగరి మండలాల పంచాయతీ రాజ్ అధ్యక్షులు రమేష్, ఓబుల్ రెడ్డి, గోవర్ధన్ నాయుడు, నియోజకవర్గంలోని వివిధ మండలాల కన్వీనర్లు, సీనియర్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ లు, మహిళా విభాగం సభ్యులు, యువత అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ముత్యపుపందిరిపై ధనలక్ష్మి అలంకారంలో అలమేలుమంగ









**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన బుధవారం ఉదయం ముత్యపుపందిరి వాహనంపై శ్రీ ధనలక్ష్మి అలంకారంలో అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8గంటలకు ప్రారంభమైన వాహనసేవలో భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. ముద్దులొలికించే ముత్యాలు అలిమేలుమంగకు ప్రీతిపాత్రమైనవి. స్వాతికార్తెలో వాన చినుకులు సాగరంలోని ముత్యపుచిప్పల్లో పడిమేలు ముత్యంగా రూపొందుతాయని, ఏనుగుల కుంభస్థలాల్లో ఉంటాయంటారు. అటువంటి ముత్యాలను అమ్మవారి నవ్వులకు, చూపులకు, మాటలకు, సిగ్గులకు ప్రతీకలుగా అన్నమయ్య తన కీర్తనల్లో తెలియజేశారు. తెల్లని చల్లని ముత్యపు పందిరిపై ఊరేగుతున్న అలమేలుమంగను సేవించిన భక్తులకు తాపత్రయాలు తొలిగి, కైవల్యం చేకూరుతుందని విశ్వాసం. రాత్రి 7 నుండి 9 గంటల వరకు సింహవాహనంపై పద్మావతి అమ్మవారు భక్తులను కటాక్షించనున్నారు. వాహనసేవల్లో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి.వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# సింహ వాహనంపై యోగ నరసింహుడి అలంకారంలో సిరుల తల్లి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో మూడవ రోజైన బుధవారం సింహ వాహనంపై యోగ నరసింహుడి అలంకారంలో సిరుల తల్లి అలంకారంలో అమ్మవారు భక్తులకు అభయ మిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజనల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు కొబ్బరికాయలు, కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. వాహన సేవల్లో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జెఈవో వి.వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, పలువురు అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ముత్యపుపందిరి వాహనం ముందు ఆకట్టుకున్న కళా బృందాలు









**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:**

పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం ముత్యపు పందిరి వాహనం ముందు పలు కళాబృందాల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. హిందూధర్మ ప్రచార పరిషత్, దాస సాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టు, ఎస్వీ మ్యూజిక్ కళాశాల ఆధ్వర్యంలో కళాకృతులు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పొన్నూరుకు చెందిన అయోధ్య కళామండలి ఆధ్వర్యంలో కోలాటం, ఒడిశా రాష్ట్రం నుండి క్లాసికల్ డాన్స్, ఎస్వీ మ్యూజిక్ కాలేజీ ఆధ్వర్యంలో కూచిపూడి, విజయవాడ కళాకారుల కోలాటం, తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా నుండి సహస్ర క్రియేషన్స్ ఆధ్వర్యంలో గోషడి ఫోక్ డ్యాన్స్, గోషడి ఫోక్ డ్యాన్స్ లో ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు గ్రహీత గౌరవి రెడ్డి పాల్గొనడం విశేషం. కర్నాటక నుండి అన్నమయ్య కీర్తనల నృత్యం ఆధ్వర్యంలో అన్నమయ్య కీర్తనలతో భరత నాట్యం, తిరుపతి ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల నుండి కోలాటం, మహారాష్ట్ర నుండి పాండురంగ నృత్యం, హైదరాబాద్‌కు చెందిన విఘ్నేశ్వర ఆర్ట్స్ అకాడమీ నుండి గోండు నృత్యం, విశాఖ నుండి శ్రీ మన్నారాయణ ఆర్ట్స్ అకాడమీ నుండి గొండు నృత్యం, కేరళ నుండి నవమిత్ర సంస్థ నుండి కేరళ డ్రమ్స్, బెంగుళూరు నుండి శ్రీ స్వప్న నృత్యాలయ సంస్థ కళాకారులు మణిపూర్ సాంప్రదాయ నృత్యం, తిరుపతి నుండి వైభవ వేంకటేశ్వర సంస్థ ఆధ్వర్యంలో కోలాటం, కర్నూల్ నుండి లాస్య కూచిపూడి కళాబృందం నుండి కూచిపూడి, ధర్మవరంకు చెందిన మానస నృత్య కళాబృందం కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి భక్తులను ఆకట్టుకుంటున్నాయి.







# శోభాయమానంగా పద్మావతి అమ్మవారి స్నపన తిరుమంజనం

## ప్రత్యేక ఆకర్షణగా నెమలి ఈకల మాల, ద్రాక్ష మాలలు

## భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్న పుష్పాలంకరణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన బుధవారం అమ్మవారికి స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. మధ్యాహ్నం 12.30 నుండి 2.30 గంటల వరకు ఆలయంలోని శ్రీకృష్ణస్వామి ముఖ మండపంలో ప్రత్యేకంగా ఫల పుష్పాలతో రూపొందించిన మండపంలో పాంచరాత్ర ఆగమశాస్త్రబద్ధంగా ఈ వేడుక వైభవంగా జరిగింది. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర చామర, వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. శంఖధార, చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను నిర్వహించారు.



**ఏడు రకాల మాలలు...** తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీప్రశ్నసంహిత మంత్రాలను అర్చకులు పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక మాల వంతున ఏడు రకాల మాలలను అమ్మవారికి అలంకరించారు. నెమలిఈకల మాల, ద్రాక్ష, రోజ్ పెటల్స్, వట్టివేరు, తులసి, రంగురాళ్లతో కూడిన రోజామాలలు అమ్మవారికి అలంకరించారు.

**భక్తులను విశేషంగా ఆకట్టుకున్న పుష్పాలంకరణ...** శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలోని ధ్వజమండపం, గర్భాలయం, శ్రీకృష్ణస్వామివారి ఆలయం, సుందరరాజస్వామివారి ఆలయం, వాహనమండపం, ఆస్థాన మండపం టీటీడీ గార్డెన్ విభాగం ఆధ్వర్యంలో వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. గార్డన్ డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాదాపు 80 మంది సిబ్బంది మూడు రోజులు శ్రమించి సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232



## ఉమీద్ పోర్టల్‌పై అవగాహనా కార్యక్రమం

**గూడూరు, మేజర్‌న్యూస్:** షాది మంజిల్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉమీద్ పోర్టల్ పై ముత్తవల్లి కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని మసీద్ కమిటీల సభ్యులకు, ముస్లిం పెద్దలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ, మసీదుల ఆదీనం లోని వక్ఫ్ ఆస్తుల వివరాలు ఉమీద్ పోర్టల్ లో పొందు పరచడం వలన అవి అన్యాక్రాంతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిరక్షణ లో ఉంటాయాని, కావున ప్రతి మసీదు కమిటీ సభ్యులు ఆయా మసీదుల ఆస్తుల వివరాలు ఈ ఉమీద్ పోర్టల్ లో పొందుపరచాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో మస్తాన్ బాషా, అమీర్ బాషా, జిలాని బాషా, అల్లీ హుస్సేన్, ముర్తుజా, రియాజ్ అహ్మద్, అమీరుద్దీన్, మౌలానా షఫీ, అబ్దుల్ రూబ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌజన్ లకు మరియు ఇమామ్ లకు నెలకు 15000 రూపాయలు చొప్పున 12 నెలల మొత్తము 1,80,000 రూపాయలు వంతున గౌరవ వేతనం విడుదల చేసిన ముఖ్యమంత్రికి నియోజకవర్గ ముత్తవల్లి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మౌజాన్‌లు, ఇమాంలు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని, ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కి కలసి సన్మానించి ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భం గా ముత్తవలి కమిటీ అధ్యక్షుడు రహీం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాం లోనే మైనార్టీల అభ్యున్నతి, సంక్షేమం సాధ్యమైందన్నారు.

## తన భూమిని కబ్జా చేశారని తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆత్మహత్యాయత్నం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం అన్నూరు పంచాయతీ అల్లా గుంట గ్రామానికి చెందిన పుష్పనాదన్ కుమారులు, కరుణాకరన్, అశోక్ కుమార్ వీరికి 294/6 లో 91 సెంటు, 294/5లో1 53 సెంట్లు ,216/15లో 40 సెంట్లు, 294/2లో1.88లో మొత్తం విస్తీర్ణం4- 72 సెంట్లు భూమి కలదు. ఈ భూమికి సంబంధించి 1976 నుండి 2022 వరకు పుష్ప నాదన్ పేరుపైన రెవిన్యూ రికార్డులు కలదు. దీనికి సంబంధించి పాస్ పుస్తకాలు కూడా వీరి వద్ద ఉంది. అయితే 2022లో సంవత్సరంలో దానివల్ల దాని వేలు పేరుపైన రెవిన్యూ రికార్డులో రెవెన్యూ అధికారులకు మామూలు ఇచ్చి రికార్డులు చేసుకున్నారు. అప్పటినుంచి కరుణాకరన్, అశోక్ కుమార్ కలిసి తాసిల్దార్ కార్యాలయానికి తమ భూమిని వేరే వారు కబ్జా చేశారని అప్పటినుంచి రెవెన్యూ కార్యాలయానికి ఆర్డిఓ కార్యాలయానికి తాసిల్దార్ కార్యాలయానికి తిరుగుతున్న ఫలితం లేకపోవడంతో, బుధవారం సాయంత్రం తాసిల్దార్ కార్యాలయం వద్ద పురుగుల మందు తీసుకొని మా భూమిని మా రెవిన్యూ రికార్డులో నమోదు చేస్తారా లేదా ఆత్మహత్య చేసుకోవాలా అని తాసిల్దార్ కార్యాలయం వద్ద వాపోయారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి మా భూమి మాకు ఇప్పించాలని కోరారు. లేకపోతే తాసిల్దార్ కార్యాలయం వద్ద మా కుటుంబ సభ్యులందరూ కలిసి పురుగుల మందు తీసుకొని ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంపై తాసిల్దార్ వివరణ కోరగా క్యాంపు వెళ్లినట్లు తెలిసింది.

## భారతమ్మకి శ్రద్ధాంజలి ఘటిస్తున్న వైసీపీ నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త తెనాలి బాలు యాదవ్ సిమెంట్ బాల తల్లి తెనాలి భారతమ్మ ఆకస్మిక మృతి చెందారు. శ్రీకాళహస్తి పట్టణం పూసల వీధిలో ఉన్న వారి స్వగృహానికి వెళ్లి భారతమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో తీగల చిన్న, పటాన్ ఫరీద్, మున్నా రాయల్, జయ శ్యామ్ రాయల్, శంకర్,బావాజీ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి



**తిరుపతి రెవెన్యూ, శ్రీకాళహస్తి,మేజర్‌న్యూస్:** తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108వ జయంతిని పురస్కరించుకుని తిరుపతిలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద రాజీవ్ గాంధీ విగ్రహం ముందు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాలగురవం బాబు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ తన తండ్రి జవహర్లాల్ నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని ప్రగతిపథం పైపు నడిపీ అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. స్వాతంత్ర ఉద్యమ కాలంలో తన తండ్రి నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా దేశ ప్రజలలో స్వాతంత్ర కాంక్షను రగల్చడానికి కృషి చేశారన్నారు. తన చిన్నతనం నుంచి దేశభక్తి నరనరానా నింపుకున్న ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు. దేశంకోసం తన సర్వశ్వాన్ని దారపోసిందని చెప్పారు. దేశ మహిళా శక్తికి, ధైర్య సాహసాలకు ఆమె ప్రతీకని కొనియాడారు. తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ అత్యంత ప్రతిభావంతమైన మహిళగా దేశ ప్రధానిగా ఇందిరా గాంధీ గారు చరిత్రపుటల్లో నిలిచిపోయారని చెప్పారు. దేశంలో పేదరికం, దారిద్ర నిర్మూలనకు ఆమె తీసుకున్న సంచలన నిర్ణయాలు నేటి పాలకులకు మార్గదర్శకంగా ఉన్నాయని వివరించారు. బ్యాంకు ల జాతీయం చేసి పేదవారికి అందుబాటులోకి తెచ్చారని వివరించారు. మహిళా శక్తికి మారుపేరుగా నిలిచిన మాజీ ప్రధాని ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. పిసిసి ఉపాధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రిగా మంత్రిగా ఆమె చేసిన సేవలు మర్చిపోలేనివని చెప్పారు. రాజాభరణాల రద్దు, 20 సూత్రాల కార్యక్రమంతో దేశ పురోభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు. తాను ఏ పదవిలో ఉన్నా ఎంతో అంకితభావంతో ప్రజాసేవతో పని చేశారని ఆమె ఆలోచనలను పుణికిపుచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ నేడు భారతదేశ రాజ్యాంగ పరిరక్షణకు దేశ భద్రతకు పోరాడుతున్నారని అన్నారు. ఆయనకు నేటి యువత అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ దేశ ప్రగతికి, నరుపేదల అభ్యున్నతికి ఇందిమ్మ ఎంతో కృషి చేశారని తెలిపారు. స్వాతంత్రోద్యమంలో తన తండ్రిని బ్రిటిష్ వారు అరెస్టు చేసి జైల్లో పెట్టినప్పుడు వానర సేన పేరుతో పిల్లలను ఏకం చేసి తనదైన శైలిలో ఉద్యమాన్ని నడిపించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ తలపా దామోదర రెడ్డి, చంద్రగిరి ఇన్చార్జ్ ఐరాల లోకేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి కళందర్, ఎస్సీ భాగం రాష్ట్ర కార్యదర్శి చిత్తూరు శివశంకర్, ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్, యన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర పార్టీ ప్రధాన కార్యదర్శి కానూరి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు పాలమండల్ శివకుమార్, ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ బోయన నరేంద్ర, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు ముసీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికాసం కోసం గ్రంథాలయాలు



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయ విభాగము ఆధ్వర్యంలో బుధవారము ఘనంగా గ్రంథాలయ వారోత్సవము జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ కథా రచయిత ఆర్ సి కృష్ణస్వామి రాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞాన భాండాగారాలు అని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటే ఉన్నత శిఖరాలను సులభముగా చేరుకోవచ్చని తెలియజేశారు. తాను రచించిన 25 పుస్తకాలు గ్రంథాలయానికి బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కథా రచయిత మూరిశెట్టి గోవింద్, మునస్వామి నాయుడు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులు రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాన్ని చక్కగా వినియోగించుకున్న ముగ్గురు విద్యార్థులకు గ్రంథాలయాధికారి ఆర్ అన్బలగన్ బహుమతులు ప్రధానం చేశారు. అనంతరము ముఖ్య అతిథులకు కళాశాల ప్రిన్సిపాల్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి, అధ్యాపకులు సుబ్బారావు, హరిబాబు, లతా, రఘురాం , కార్తీక్, విశ్వనాథరెడ్డి, భార్గవి, మీనా మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్వేటినగరంలో జే.కే.సి సహకారంతో జాబ్ మేళా నిర్వహించడం జరిగినదని కళాశాల ప్రిన్సిపాల్ డా. యస్ విజయులురెడ్డి తెలిపారు .విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధి అవకాశాలు కల్పించడం మా బాధ్యత. విద్యార్దులు పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవడానికి కళాశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా చిత్తూరు జిల్లా నైపుణ్యాభివృది అధికారి గుణశేఖర్ రెడ్డి, ఐ.టి.ఐ.ప్రిన్సిపాల్. ఆనంద్ మరియు డిగ్రీ కళాశాల అంగ్ల అధ్యాపకులు జే.కే.సి సమన్వయ కర్త డా.సి.యన్. లత , ఏపీ ఎస్ ఎస్ డి సి జిల్లా ప్లేసేమెంట్ అధికారి చైతన్య, సి డాప్-జిల్లా ప్లేసేమెంట్ అధికారి లోకేష్ ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. ఇందులో 11బహుళ జాతీయ కంపెనీలు వారు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 172 మంది హాజరైనట్లు ,వారిలో 86 ఉద్యోగ అవకాశాలు పొందినట్లు వారు తెలిపారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కంపెనీ ప్రతినిధులు కలిసి ఈ జాబ్ మేళాను విజయవంతం చేశారు. విద్యార్థుల నుంచి భారీ స్పందన లభించింది.

## ఘనంగా ఇందిర గాంధీ జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి ఎస్వియూ ప్రకాశం భవన్లో బుధవారం ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి విద్యార్థులతో కలిసి ఆయన పూలమాలవేసి నివాళు లర్పించారు. గరీబి హటావో అనే నినాదంతోపేదరికాన్ని నిర్మూలనకు కృషిచేశారు. 14 బ్యాంకులను జాతీయం చేసారని, రాజభరణలను రద్దు చేసారని,విద్యా విధానంలో మార్పులు తీసుకువచ్చి అనేక సంస్కరణలో తీసుకువచ్చారన్నారు. ఈ సందర్భంగాఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివ బాలాజీ మన్సూర్, కుమార్, యూనివర్సిటీ నాయకులు ప్రవీణ్, నంద, గణేష్, లింగ, సుబ్బారాయుడు విద్యార్థులు పాల్గొన్నారు.





## కలెక్టర్ ను, ఎమ్మెల్యే లను సన్మానించిన సన్మానించిన కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య

**ఓజిలి ,మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లను కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య బుధవారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణం మండపంలోఅన్నదాత సుఖీభవ,పిఎం కిసాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లకు కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సారధ్యంలో కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ,పీఎం కిషన్ నగదు జమ చేయడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ పాల్గొన్నారు.

## సౌదీ బస్సు ప్రమాదం తీవ్రంగా కలిసి వేసింది



**చిట్టమూరు మేజర్ న్యూస్:** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో హైదరాబాద్ కు చెందిన యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని చిట్టమూరు మండలం కోగిలికి చెందిన మైనారిటీ నాయకులు షేక్ అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు. మక్కా యాత్ర ముగించుకుని మదీనా వెళుతున్న సమయంలో ప్రయాణిస్తున్న బస్సు డీజల్ ట్యాంకను ఢీకొని సజీవ దహనమైన ఘటన తీవ్రంగా కలచివేసింది అన్న ఆయన ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు ప్రగాఢ సంతాపం,వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## నెలవల అమృత సరళ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య

**ఓజిలి మేజర్న్యూస్:** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాతృమూర్తి, భీమవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నెలవల అమృత సరళ కు కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య కురుగొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సతీమణి,సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాతృమూర్తి భీమవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నెలవల అమృత సరళ బుధవారం వారి నివాసంలో మర్యాదపూర్వం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలవల అమృత సరళ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలతో,ఆనందంగా జీవించాలని ఆ భగవంతుని ఆశీస్సులతో ఎల్లవేళలా ఉండాలని మరెన్నో జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలు



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** బుధవారం భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా స్థానిక సంజయ్ గాంధీ కాలనీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ నగర మాజీ అధ్యక్షుడు యార్లపల్లి గోపి గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలను నాయకులందరికీ పంచిపెట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..రాజభరణాలను రద్దుచేసి గరీబ్ హఠావో నినాదంతో పేదరిక నిర్మూలించి సమాజంలో అసమానతలను తగ్గించడానికి కృషి చేసిన మహోన్నత నాయకురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. దేశంలో మొదటిసారిగా హరిత విప్లవానికి నాంది పలికి పేదల ఆకలి మరణాలను నివారించిన గొప్ప దార్శనికురాలు ఇందిర అన్నారు. అలాగే 20 సూత్రాల కార్యక్రమం, బ్యాంకులను జాతీయం చేయడం, 1971లో పాకిస్తాన్ రెండు ముక్కలు చేసి బంగ్లాదేశ్ ఏర్పాటు చేసిన అపర కాళీ అని, దేశంలో తొలిసారిగా అణు ఆయుధ పరీక్షలు చేసి భారత రక్షణ రంగాన్ని అభివృద్ధి చేసిన ధీరవనిత ఇందిర అని కీర్తించారు. అదే కాకుండా 1975లో తొలిసారిగా కృత్రిమ ఉపగ్రహమైన ఆర్యభట్ట ప్రయోగం చేసి భారత సత్తాను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన నారీశక్తి, భారతరత్న పొందిన తొలి మహిళా ప్రధాని కూడా ఇందిరా గాంధీ అని ఆయన అన్నారు. కార్యక్రమంలో న్యాయవాది బి.రవి, నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,సమీనుల్లా,ఎం. తేజోవతి,శాంతి యాదవ్,కుమార్ గౌడ్, బాల గురవయ్య,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నెలవల అమృత సరళ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్

**నాయుడుపేట ,మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాతృమూర్తి, భీమవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నెలవల అమృత సరళ కు నాయుడుపేట ఏఎంసీ చైర్మన్,జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.నెలవల అమృత సరళ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో బుధవారం నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అమృత సరళకు శాలువా కప్పి, ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలవల అమృత సరళ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో,ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.



## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారతదేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదినం సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు కాంగ్రెస్ నాయకులతో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలను వేసి, కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్. ఎస్. బత్తైయ్యనాయుడు మాట్లాడుతూ మాజీ ప్రధానిగా ఇందిరా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ముఖ్యంగా రాజభరణాలను రద్దు చేయడం,14 బ్యాంకులను జాతీయం చేయడం, భూ సంస్కరణలను అమలు పరచి పేదల ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, పేద,బడుగు, బలహీన వర్గాలకు ఇల్లు నిర్మించారని నేటికికూడా ఇందిరమ్మ ఇల్లుగా ప్రజలలో నానుడిగా ఉందని 1959సంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎన్నికై 1966సం. మొదటిసారిగా ప్రధానమంత్రి అయ్యారని పంజాబ్ లోఖలీ స్థాన్‌ఉగ్రవాదులను ముట్టించారని 1984 సం. ఆమె సెక్యూరిటీ గాడ్సే ఆమెను పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఆమె చేసిన సేవలను ప్రజాభి వృద్ధిని, దేశ అభివృద్ధిని గురించి ప్రజలు కొనియాడుతున్నారని ఆమెను ప్రపంచ దేశాలన్నీ కూడా ఉక్కు మహిళగా పేరుగాంచి కొనియాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడుతో పాటుగా బీసీ సెల్ నాయకులు యం.వెంకటముని, ఎస్సీ సెల్ నాయకులు ఇర్ల.గోపి, శెట్టిపల్లి. శివ,నాగూరయ్యా, రమణయ్య నాయుడు, ఆర్ముగం, నందగోపాల్, మోహన్, వాణి మ్మ, బానమ్మ, మస్తానమ్మ తదితరులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

## డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్‌కు “సకల కళా వల్లభ అవార్డు”ప్రధానం..

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** బుధవారం విజయవాడ గాంధీనగర్ లోని హనుమంతరాయ గ్రంథాలయం నందు అఖిలభారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య 25వ వార్షికోత్సవ మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయమూర్తి దేవ్ నరసింహారావు, గౌరవ అతిథిగా రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ సిహెచ్విఎస్ఎన్. కుమార్,ప్రత్యేక ఆహ్వానితుడిగా డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రిలు విచ్చేసి పలు రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి వారి చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేశారు.ఇందులో భాగంగా తిరుపతికి చెందిన డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ కు సకల కళా వల్లభ అనే అవార్డును ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి అఖిలభారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గనగల విజయకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా పలు రంగాలైన విద్యా,క్రీడ,సినిమా,కళ, సాంస్కృతిక సాంఘిక వైద్య వ్యవసాయ ఆధ్యాత్మిక వ్యాపార తదితర రంగాలలో డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ అందించిన విశిష్టశాలను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేయడం జరిగిందని ఆయన వివరించారు.అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఒకే రంగంలో నిష్ణాతులైన వారు పలు సేవలు అందించిన వారు దీర్ఘకాల సంబంధించిన వారిని ఎంతోమందిని చూశామని,అయితే ఒకే వ్యక్తి ఎన్నో రంగాలలో తనదైన శైలిని ప్రదర్శించి మన్ననలు అందుకోవడం చాలా అరుదని ప్రవీణ్ ను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జివిఎస్ మల్లికార్జున్, ఏ.జాయ్ కుమార్,ఎన్.రాజ్, మామిడి సత్యం, కిషోర్, కిజార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.








# శోభాయమానంగా పద్మావతి అమ్మవారి స్నపన తిరుమంజనం







తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో మూడవ రోజైన బుధవారం సింహ వాహనంపై యోగ నరసింహుడి అలంకారంలో సిరులతల్లి అలంకారంలో అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజనల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు.

తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్




## సింహవాహనంపై యోగనరసింహుడి
# అలంకారంలో సిరులతల్లి






# అంతర్రాష్ట్ర సైబర్ మోసగాళ్ల ముఠాను అరెస్ట్ చేసిన తిరుపతి జిల్లా పోలీసులు

**మొత్తం 8 మంది ముద్దాయిల అరెస్ట్**

**8 మొబైల్ ఫోన్ల స్వాధీనం**

**ఇద్దరి జాయింట్ అకౌంట్‌లో నగదు ఫ్రీజ్**

**ఏ ప్రభుత్వ దర్యాప్తు సంస్థా వీడియో కాల్ ద్వారా అరెస్టు చేయదు**

**సీనియర్ సిటిజెన్‌ని లక్ష్యంగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్** తిరుపతి జిల్లాలో డిజిటల్ అరెస్టు ముసుగులో కోట్ల రూపాయలు దోచుకుంటున్న సైబర్ మోసగాళ్ల గుట్టు రట్టు చేసి, మొత్తం ఎనిమిది మంది ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు పత్రికాముకంగా ఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ ముద్దాయిల వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఇద్దరు ముద్దాయి ల జాయింట్ బ్యాంక్ అకౌంట్‌లో ఉన్న బాధితుడి రూ.2.5లక్షల నగదును ఫ్రీజ్ చేసినట్లు వెల్లడించారు. అరెస్టైన ముద్దాయిలలో అనంతపూరు జిల్లాకు చెందిన దన్డే క్రాంతికుమార్, నిమ్మల పవన్‌కుమార్, హైదరాబాద్ కు చెందిన మానే కోటి బాబు, రాజమండ్రి ప్రాంతానికి చెందిన పరపాల శ్రీనివాస్, బళ్లారి జిల్లాకు చెందిన మరకట్టు చంద్రశేఖర్ రెడ్డి, కొడేలా శివశంకర్, నగారిధన్ ప్రశాంత్ రెడ్డి హైదరాబాద్‌కు చెందిన గుండవేని గౌతమ్ ఉన్నారని తెలిపారు. ఈ కేసులో తిరుపతి నగరానికి చెందిన 65 ఏళ్ల సీనియర్ సిటిజన్‌ను లక్ష్యంగా చేసుకుని, తెలియని వ్యక్తులు వాట్సప్ కాల్ చేసి "ముంబై సిబిఐ అధికారులు"గా తమను పరిచయం చేసుకుని, రూ.583 కోట్ల మనీ లాండరింగ్ కేసులో అతని పేరు ఉందని చెప్పి భయపెట్టారు. వాట్సప్ యాప్ వీడియో కాల్ ద్వారా విచారణ చేస్తామని నమ్మబలికి, అతని బ్యాంక్ అకౌంట్ నుంచి వివిధ ఖాతాలకు డబ్బు పంపాలని ఒత్తిడి చేసి మోసం చేశారు. ఈ విధంగా బాధితుడి నుంచి మొత్తం రూ.80 లక్షలను వివిధ రాష్ట్రాల్లోని మ్యూల్ ఖాతాల్లో జమ చేయించుకున్నారు. బాధితుడు మోసగాళ్లు స్పందించకపోవడంతో, సైబర్ నేరం జరిగినట్లు గ్రహించి తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించరన్నారు. ఎస్జిపిఓ తిరుపతి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటుచేసి దర్యాప్తు చేపట్టగా, బాధితుడి ఖాతా నుంచి ముందుగా రెండు మ్యూల్ అకౌంట్లకు, అక్కడి నుంచి 14 రాష్ట్రాలలోని ఇతర ఖాతాలకు, చివరికి గేమింగ్ యాప్ వినియోగదారుల ఖాతాలకు నిధులు చేరినట్లు బయటపడింది. విచారణలో ప్రధాన నిందితుడు కోటి బాబుకు టెలిగ్రామ్ ద్వారా హర్యానాలోని డానియల్, చైనాకు చెందిన , టిఇఓఎన్ ఇంకా "డి" పేర్లతో ఉన్న విదేశీ నెట్వర్క్‌తో సంబంధాలు ఉన్నట్లు తెలిసింది. కోటిబాబు జనవరి 2024లో కంబోడియాకు వెళ్లి 24 రోజుల పాటు అక్కడ సైబర్ మోసగాళ్ల నెట్వర్క్‌తో కలిసి పనిచేసి తిరిగి వచ్చి, శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, శివశంకర్, ప్రశాంత్ రెడ్డి, గౌతమ్ లాంటి వ్యక్తుల ద్వారా భారీ సంఖ్యలో మ్యూల్ ఖాతాలను సేకరించేవాడని నిర్ధారించి. ఆ అకౌంట్ల వివరాలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సాక్ష్యాలు అన్నీ టెలిగ్రామ్ ద్వారా విదేశాలకు పంపిస్తూ, ప్రతి లావాదేవీపై కమిషన్ పొందేవారని విచారణలో తేలిందని అన్నారు. అదేవిధంగా, క్రాంతి కుమార్ మరియు పవన్ కుమార్‌లు డీకె కె ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ పేరుతో తప్పుడు పత్రాలతో జాయింట్ కరెంట్ అకౌంట్ ఓపెన్ చేసి, ఆ ఖాతాలోకి ఈ కేసుకు సంబంధించిన రూ.30 లక్షలు జమై, ఆ తరువాత మొత్తం విదేశీ సైబర్ నెట్వర్క్‌కు ట్రాన్స్‌ఫర్ అయినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ ఖాతా మరో కొన్ని కేసుల్లో కూడా వినియోగించబడినట్లు బయటపడడంతో, వాటిపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. అదనంగా, ఈ అకౌంట్ తెరవడంలో సంబంధిత బ్యాంక్ ఉద్యోగుల ప్రమేయం ఉందా అనేది కూడా విచారిస్తున్నారు. ఈ కేసులో కీలక నిందితుడు మోహమూద్ (యూసఫ్ గూడ, హైదరాబాద్) అరెస్టు కోసం ప్రత్యేక బృందాలు ప్రయత్నిస్తున్నాయి అనీ తెలిపారు.

"నీ అకౌంట్‌లో డబ్బు ట్రాన్స్ఫర్ చేస్తే కమిషన్ ఇస్తాం", కేవైసీపంపు నెలవారి ఆదాయం వస్తుంది", "కొత్త కరెంట్ అకౌంట్ ఓపెన్ చేస్తే జీతం వస్తుంది" వంటి ప్రలోభాలు పూర్తిగా సైబర్ నేరగాళ్ల పద్ధతులు మాత్రమేనని స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమ లావాదేవీల్లో మీ బ్యాంక్ అకౌంట్‌ను వినియోగించడానికి ఇవ్వడం, సైబర్ నేరానికి సహకరించినట్టే అవుతుందని, అకౌంట్ బ్లాక్ అవ్వడమే కాకుండా ఐపిసి ఐటిచట్టాల కింద కేసులు నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇటీవల దేశవ్యాప్తంగా డిజిటల్ అరెస్టు మోసాలు విస్తరించాయి కాబట్టి, తెలియని నంబర్ల నుంచి వీడియో కాల్స్ వచ్చినప్పుడు స్పందించవద్దని, ఏ ప్రభుత్వ దర్యాప్తు సంస్థా వీడియో కాల్ ద్వారా అరెస్టు చేయదని ఆయన మరోసారి గుర్తుచేశారు. ఏదైనా అనుమానాస్పద పరిస్థితి గమనించిన సందర్భంలో వెంటనే సైబర్ టోల్ ఫ్రీ 1930, ఎమర్జెన్సీ నెంబర్ 112 లేదా తిరుపతి పోలీస్ వాట్సాప్ 80999 99977 ద్వారా సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన ఎస్‌డిపి ఓతిరుపతి, భక్తవచలం, ఈస్ట్ సీఐ శ్రీనివాసులు, సైబర్ క్రైమ్ సీఐ వినోద్ కుమార్, ఈస్ట్ ఎస్ఐ హేమాద్రి సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## మోనిష్ పార్థివ దేహానికి మనీ నాయుడు నివాళులు

**బిఎన్‌కండ్రిగ, మేజర్‌న్యూస్:** బి.ఎన్. కండ్రిగ మండలం కాంచనపుత్తూరు గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, మాజీసర్పంచ్ గురవయ్య బామ్మరిది మోనిష్ అకాల మరణం చాలా బాధాకరం. గ్రామానికి, కుటుంబానికి ఇదితీరనిలోటని వైస్సార్సీపీ మండల అధ్యక్షులు కె.మణి నాయుడు గాఢ సంతాపం తెలిపారు. మోనిష్ ఆత్మకుశాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం దేవుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఆయనతో పాటు రాష్ట్ర సెల్ ప్రధాన కార్యదర్శి ఉగ్గుముడి గురునాథం కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## మైసూరులో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ పరిశీలించిన కమిషనర్, ఎంహెచ్‌ఓ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరపాలక సంస్థపరిధిలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్‌ను సమర్ధవంతంగా నిర్వహించడానికి వీలుగా కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా.లోకేష్ మైసూరు నగరపాలక సంస్థలో జరుగుతున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజింగ్ ప్రాసెసింగ్ ఫెసిలిటీ కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. సీనియర్‌శాస్త్రవేత్త వినోద్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్లాస్టిక్ రీసైకిల్ మేనేజ్మెంట్, ప్రొడక్ట్స్, బ్లాక్ తయారీ అంశాలను పరిశీలించారు. మైసూరు నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న ప్లాస్టిక్ వేస్ట్ ప్రాసెస్ తీరును పరిశీలించి అక్కడ అధికారులతో చర్చించారు. చిత్తూరు నగర పాలక సంస్థలోనూ ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్‌ను సమర్ధంగా నిర్వహించడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సీనియర్ శాస్త్రవేత్త వినోద్, అధికారులతో చర్చించారు.



## ఎమ్మెల్యే థామస్‌కు సన్మానం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ వివిఎం.థామస్‌ను గంటావారిపల్లి గ్రామానికి చెందిన ఐటీ వింగ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బండి విష్ణువర్ధన్ రెడ్డి ఘనంగా సన్మానించి సత్కరించారు. బుధవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయునట్లు ఎమ్మెల్యేకు విష్ణువర్ధన్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## త్రికోటేశ్వర స్వామి సేవలో అంజూరు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** కోటప్పకొండలో ప్రసిద్ధి చెందిన మహిమాన్విత క్షేత్రం శ్రీ త్రికోటేశ్వరుని కార్తీక మాసం సందర్భంగా స్వామీని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. వారికి దేవస్థానం అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తేజు రాయల్, ప్రసాద్, నరేంద్ర పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ - రైతుల ఖాతాల్లో నగదు జమ

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండల పరిషత్ కార్యాలయం నందు అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ యోజన రెండో విడత నిధులు విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రైతుల తరఫున, ప్రజల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారని తెలియజేశారు. అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు రైతులకు మంజూరు చేసి మాట నిలబెట్టుకున్నారన్నారు. రొంపిచెర్ల మండలంలో 4231 మంది రైతులకు రెండు కోట్ల 83 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ చెక్కును రైతులకు అందజేశారు. రైతులు వ్యవసాయం కొరకు ఈ నగదును సద్వినియోగం చేసుకొని పంటల పెట్టుబడులకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఏవో శ్రావణి, సింగిల్ విండో అధ్యక్షుడు రఘునాథరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణమ నాయుడు, దేవులపల్లి చంగల్ రెడ్డి, రైతు సేవా కేంద్రం ఇన్చార్జులు, రైతులు పాల్గొన్నారు.




## ఘనంగా వెటర్నరీ హాస్టల్ డే వేడుకలు

**విద్యా క్రీడల్లో ప్రతిభతో అభివృద్ధి చెందాలి : విసి డాక్టర్ జివి రమణ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ చాటుతూ అభివృద్ధి చెందాలని వెటర్నరీ విశ్వవిద్యాలయం విసి డాక్టర్ జెవి రమణ పిలుపునిచ్చారు. ఎస్వి వెటర్నరీ విశ్వవిద్యాలయం హాస్టల్ డే వేడుకలు బుధవారం పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.జగపతి రామయ్య, హాస్టల్ వార్డెన్లు డాక్టర్ బి.రాంబాబునాయక్, డాక్టర్ కె.లక్ష్మికవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విసి జేవి రమణ, రిజిస్టర్ డాక్టర్ ఆర్ వినూ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా.వి వైకుంఠరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విసీ మాట్లాడుతూ చదువు, క్రీడల్లో ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలన్నారు. అలాగే హాస్టల్ గదులను ఎల్లప్పుడూ శుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం అదనపు వార్డెన్లు డాక్టర్ ఈ. తిరుపతి రెడ్డి డాక్టర్ ఎం.స్రవంతి నిరంతరం సహకరిస్తున్నారని వార్డెన్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.







# వస్తుంది సాయం.. బాగుండాలి వ్యవసాయం

**పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ కింద 23.45 కోట్లు**

**36473 రైతుల ఖాతాల్లోకి నేరుగా నిధులు జమ**

**రైతు సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయం.. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది**

**ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబులు పేర్కొన్నారు. రెండో విడత అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా కుప్పం మార్కెట్ యార్డ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన రైతులు సమావేశంలో వారు మాట్లాడారు. ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముగ్గురు



రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి అన్ని రంగాలలో ముందుకు తీసుకెళుతున్న ఖ్యాతి వారికే లభించిందన్నారు. అన్నదాత సుఖీభవ కింద కుప్పం నియోజకవర్గంలో 36473 మంది రైతులకు 23.45కోట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో గుడుపల్లి మండలంలో 6563 మంది రైతులకు, శాంతిపురంమండలంలో 9046 మంది రైతులకు, రామకుప్పం మండలంలో 8005 మంది రైతులకు మొత్తము 36473 రైతులకు గాను రూ 23.45 కోట్లు నిధులు జమ అయ్యాయి అని తెలిపారు.రైతులు ఆపదలో ఉంటే ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని కేవలం కూటమి ప్రభుత్వం మాత్రమే రైతు పక్షాన నిలబడిందన్నారు. రైతుల బాగోగులు తెలిసిన చంద్రబాబు నాయుడు సకాలంలో అన్నదాత నగదు నేరుగా వారి వారి ఖాతాలలో వేసి తనకు రైతులపై ఉన్న ప్రేమను చాటుకున్నారన్నారు. సకాలంలో విత్తనాలు ఎరువులు పంపిణీ చేయడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించిందన్నారు. రైతుల కూడా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను గుర్తించి కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ రైతులకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ అండగా నిలుస్తున్నారన్నారు. రైతులు సైతం ప్రభుత్వ అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

**అన్నదాత సుఖీబవను వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం**

అన్నదాత సుఖీభవ రెండో విడత నగదు పంపిణీ సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్ గా కుప్ప వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రారంభించారు. మార్కెట్ యార్డు స్థలంలో ఏర్పాటుచేసిన రైతు సమావేశంలో ఎల్ఈడి స్క్రీన్లు వర్చువల్ గా రెండో విడత అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పంపిణీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతుల అధైర్య పడవద్దని ఎలాంటి సమస్య వచ్చిన తాను ఉన్నానని భరోసా ఇచ్చారు. దేశాన్ని నడిపించేందుకు అక్కడ సమర్థ నాయకుడు ప్రధానమంత్రి మోడీ ఉన్నారని,, ఇక్కడ రైతులను కాపాడేందుకు తాను పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఎరువులు సమస్య ఉందని ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేసిందని తాము ముందుగానే సరిపడా ఎరువులను నిలువ ఉంచినట్లు చెప్పారు.అర్థరహితమైన ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని ఎవరు అభివృద్ధి చేస్తారో మీరే గుర్తించి వారికి అండగా ఉండాలన్నారు. కల్లిబొల్లి



మాటలు చెప్పే ఇతర పార్టీలను నమ్మవద్దని తాము ఒక్కరే రైతుల పక్షాన నిలబడి సకాలంలో నగదు పంపిణీ, విత్తనాలు, యూరియా సబ్సిడీ పరికరాలు ఇస్తున్నట్లు చెప్పారు.అదే విధంగా ప్రస్తుతం ఆర్టిపిసిఎల్ ఇంటిలిజెన్స్ శఖం నడుస్తుందని దాన్ని కూడా త్వరలో వ్యవసాయానికి అనుసంధానం చేయనున్నట్లు చెప్పారు. ఇప్పటికే ఆ దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పికెయం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారామ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.ఎం రాజు,రెస్కో చైర్మన్ ప్రతాప్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ శరవణ, కడ అడ్వైజరి మెంబర్ రాజ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్,మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, జెకె సంతోష్, అగ్రికల్చర్ ఆఫీస్ ఫయాజ్ భాష, గుడుపల్లి ఈఓ రాజ్యలక్ష్మీ, హార్టికల్చర్ ఎడి హెచ్ పల్లవి , ఎడిఎస్ మోహన్ బాబు, డిపిఎం అమృతవల్లి, ఎఇఓ ఔరంగ్ ,ఆర్ ఎస్‌కె సిబ్బంది, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యం

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మార్కెట్ యార్డులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. బుధవారం కట్టమంచి మార్కెట్ యార్డులో జరిగిన చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావుతో కలిసి హాజరయ్యారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ వెంకటేష్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చిత్తూరులోని కట్టమంచి, మంగసముద్రం మార్కెట్ యార్డుల అభివృద్ధి, కట్టమంచి మార్కెట్ యార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి.. మాంసం, కూరగాయలు, పూలు, పండ్లు అన్ని విక్రయాలు ఇక్కడ నుండే జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్ యార్డులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి రైతులకు, సంస్థకు



లాభదాయకంగా మార్చాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనురాధ, డైరెక్టర్లు, మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఇతర నాయకులు, మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.




# మరుగుదొడ్లపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రపంచ టాయిలెట్ డే సందర్భంగా బుధవారం బైరాగి పట్టెడలోని మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్లో విద్యార్థులకు మరుగుదొడ్లపై అవగాహన కల్పించా రు. విజయ వాహిని చారిటబుల్ ఫౌండే షన్ సపోర్టెడ్ బై టాటా ట్రస్ట్ విజయవాడ వారి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి తిరుపతి అర్బన్ మండల విద్యాశాఖ అధికారి కే.బాలాజీ హాజరై పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మరుగుదొడ్లను పరిశుభ్రంగా వాడుకోవాలని, ఇళ్లలో ఏ విధంగా మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకుంటున్నారో అలాగా పాఠశాలల్లో సైతం ఉంచు కోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి రోజు శరీరానికి అవసరమైన నీటిని త్రాగాలని, బయట మలవిసర్జన చేయడం వలన, కంటికి కనిపించని సూక్ష్మజీవులతో అనారోగ్యానికి గురి అవుతారని తెలిపారు. విద్యార్థులు భోజనానికి ముందు భోజనం తర్వాత చేతులు శుభ్రపరచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.పరందామనాయుడు, విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ సపోర్టెడ్ బై టాటా ట్రస్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ రామకృష్ణ, వరలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు రేణుకా దేవి, బండి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# విజ్ఞానం సామాన్య ప్రజలకు చేరువు కావాలి

**గ్రంథాలయ అంతర్జాతీయ సదస్సులో వక్తల పిలుపు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విజ్ఞానం నాలుగు గోడలకు పరిమితం కాకుండా దేశంలోని మారుమూల ప్రజలకు చేరాల్సిన



అవసరం ఉందని పద్మావతి మహిళా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమ అభిప్రాయపడ్డారు. ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియం వేదికగా గత మూడు రోజులుగా లైబ్రరీ డైరెక్టర్ ప్రొఫెసర్ కే.సురేంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన 14వ అంతర్జాతీయ గ్రంథాలయ క్యాలిబర్-2025 సదస్సు బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ఎన్బీఏ అడ్వైజర్ ఆచార్య జగదీష్ అరోరా, మహిళ వర్సిటీ ఉపకులపతి ఆచార్య వి.ఉమ, ఎస్వీయూ రెక్టార్ ఆచార్య సిహెచ్.అప్పారావు, ఇంఫ్లిబిట్ జాయింట్ కన్వీనర్ రాజా, పాండిచ్చేరి అధ్యాపకుడు ఆచార్య సేవుకన్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. వీసీ ఉమ




మాట్లాడుతూ సమాచారం, పరిశోధనలు, సాహిత్యాలు, రచనలు, వార్తా విశేషాలు తదితరాంశాలు సామాన్య ప్రజానీకానికి వేగంగా చేరాలని ఆకాంక్షించారు. సదస్సులో తొమ్మిదితీర్మానాలు ప్రకటించారు. అందులో ప్రధానంగా వికసిత్ భారతం 2047 జ్ఞానాన్ని, దార్శనికతను సాధించడానికి జాతీయస్థాయి గ్రంథాలయ విధానాన్ని సూపొందించాలన్నారు. గ్రంథాలయాలనూ, లైబ్రరీసైన్స్ ఉపాధ్యాయులకు కఠినమైన ఇన్-సర్వీస్ శిక్షణను అందించడం. క్రమబద్ధమైన లైబ్రరీ ఇంటర్న్ షిప్స్, బహుళ విభాగ విధానంతో నైపుణ్యం ఆధారిత అభ్యాసంపై ప్రాధాన్యతనిచ్చే ఎన్ఇపి-2020 వంటి తాజా పరిణామాలకు అనుగుణంగా లైబ్రరీ ప్రాక్టీషనర్లు, లైబ్రరీ సైన్స్ ఉపాధ్యాయుల సమన్వయంతో లైబ్రరీ సైన్స్ పాఠ్యాంశాలను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. రచయితలు, ప్రచురణకర్తల మధ్య వారధిగా ఉండటానికి గ్రంథాలయం భాగంగా ఒక పరిశోధనా మండలి ఏర్పాటు చేయడంపై చర్చించారు.

# దివ్యాంగులకు అండగా ఉంటాం : ఎంపీ, ఎమ్మెల్యే

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దివ్యాంగులకు అండగాఉంటామని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు,ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. అలింకో ఆధ్వర్యంలో బుధవారం పీవీకేఎన్ కళాశాలలో నిర్వహించిన దివ్యాంగులు వృద్ధ పౌరుల కోసం సహాయ పరికరాల గుర్తింపు శిబిరాన్ని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. శిబిరంలోని ఏర్పాట్లను పరిశీలించి దివ్యాంగులకు, వృద్ధులకు ఎలాంటి



ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. శిబిరంలోని వృద్ధులు, దివ్యాంగులతో ప్రత్యేకంగా మాట్లాడారు. వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సాయం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ శ్రీదేవి, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.






# దేశం కోసం యువత
# చేయి చేయి కలపాలి

**సి.ఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తున్నారు.**
**కుప్పం మొదటి రోజు పర్యటనలో నారా భువనేశ్వరి**

**కుప్పం,మేజర్ న్యూస్:** యావత దేశ భవిష్యత్ కోసం చేయి చేయి కలిపి ముందుకు సాగాలని సీ.ఎం చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరీ యువత కు పిలుపునిచ్చారు.కుప్పం నియోజకవర్గంలో శ్రీమతి నారా భువనేశ్వరమ్మ 4 రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు బుధవారం ద్రవిడ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. యూనివర్శిటీ ప్రాంగణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మొదటగా పూలమాలను వేసి ఆమె పర్యటనను ప్రారంభించారు. అనంతరం ఆడిటోరియంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులను చూడగానే తాను చదివిన రోజుల జ్ఞాపకాలు గుర్తొచ్చాయని భువనేశ్వరి అన్నారు.

**యువత సవాళ్లను ఎదుర్కొని ముందుకు సాగాలి..**
**ఆత్మ విశ్వాసం,విలువలతో పనిచేయాలి:**

విద్యార్థి దశనే జీవితానికి పునాది అని చెబుతూ ప్రతి ఒక్కరూ ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకొని వాటి సాధన కోసం కృషి చేయాలని సూచించారు. పట్టుదలతో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా సాధించలేనిదేదీ ఉండదని వివరించారు. సమయ పట్టు, క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం విజయానికి మూలాధారాలు అని తెలిపారు. తరువాత విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు భువనేశ్వరి సమాధానాలు ఇస్తూ వారికి ప్రోత్సాహాన్ని అందించారు. విద్య, ఉపాధి, మహిళా అభివృద్ధి, సేవా కార్యక్రమాలు వంటి పలు అంశాలపై విద్యార్థులు ప్రశ్నించగా ఆమె ఓర్పుగా స్పందించారు. ఈ సందర్భంగా యూనివర్శిటీ వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్, బోధన%–%బోధనేతర సిబ్బంది కలిసి భువనమ్మను సన్మానం చేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలపై పరస్పర చర్చ జరిగింది. తర్వాత భువనేశ్వరి మహిళా వ్యాపారవేత్తలతో కూడా సమావేశమయ్యారు. చిన్నతరహా వ్యాపారాలు, స్వయం ఉపాధి అవకాశాలు, మహిళల ఆర్థిక బలోపేతం వంటి విషయాలపై వారితో మాట్లాడారు. గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థికంగా ముందుకు రావడానికి మరిన్ని అవకాశాలు కల్పించాలని అభిప్రాయపడ్డారు. మొత్తంగా భువనేశ్వరి పర్యటన విశ్వవిద్యాలయంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పింది. విద్యార్థులు, సిబ్బంది, మహిళా వ్యాపారవేత్తలతో జరిగిన ఈ కార్యక్రమాలు విశేష స్పందనను రాబట్టాయి.

**యువత దేశం కోసం పని చేయాలి**

దేశం కోసం యువత చేయి చేయి కలపాలనీ పిలుపునిచ్చారు.ఈ దేశం నాకేమిచ్చిందనే భావన విడిచి యువత దేశం కోసం పని చేయాలని అన్నారు.యువత ప్రగతిపథంలో దూసుకెళ్తే దేశం అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలబడుతుంది అన్నారు. నా నమ్మకం, ఆశ అంతా యువతపైనే' అని సమాజ అభ్యుదయానికి యువత సంకల్పం తీసుకోవాలి అన్నారు.

**సి.ఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తున్నారు**

రాష్ట్ర ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు అభివృ ద్ధే లక్ష్యంగా పనిచేస్తూ ముందు కు సాగుతున్నారని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరీ అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ అద్భుతమని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందడం ఖాయమని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.దేశంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్‌గా ఏపీ నిలిచిందని, దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శిగా నిలుస్తున్నారని కొనియాడారు.

## సరిహద్దులో భువనేశ్వరమ్మకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఘన స్వాగతం

కుప్పం నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన భువనమ్మ కు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సరిహద్దు ప్రాంతాల్లో ఘన స్వాగతం పలికారు. నియోజక వర్గంలో ప్రవేశించిన వెంటనే పూలదండలు, నినాదాలు, ఊరేగింపులతో స్థానిక ప్రజలు, నాయకులు ఆమెను ఆహ్వానించారు. భువనమ్మ పర్యటనకు నాయకత్వం వహిస్తూ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పుష్పగుచ్ఛమిచ్చి "గుడ్ మార్నింగ్ మేడం బాగున్నారా" అంటూ స్వాగతం పలికారు.ఆయనతో పాటు ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్ మునిరత్నం, పిఎంకె అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు భువనమ్మను ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళా విభాగం సభ్యులు పెద్దఎత్తున హాజరై భువనమ్మకు స్వాగతం పలికారు.



# పేద వైద్య విద్యార్థుల కోసం ఎంత దూరమైన పోరాటం చేస్తాం

**మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్యామ్ రాజ్**
**కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన కనపరుస్తున్న ప్రజలు**



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలంలోని 49 కొత్తపల్లి మిట్ట పంచాయతీ కొత్తపల్లి మిట్ట గ్రామంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణకు ప్రజల నుంచి విశేష స్పందన లభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా క్రియాశీలక కార్యదర్శి విజయబాబుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ కలిగిన ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన వైద్య విద్య అందించడం కోసం మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలను తీసుకువస్తే.... కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేస్తూ నిర్ణయం తీసుకోవడం దారుణం. అనంతరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్యామ్ రాజ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం, పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంత దూరమైనా పోరాటం చేస్తామని... ఎలాగైనా ఈ ప్రైవేట్ విధానాన్ని అడ్డుకుంటామని అన్నారు రానున్న ఎన్నికల్లో గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా కృపా లక్ష్మి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపిటిసి సభ్యులు కోటిరెడ్డి బాబు, మాజీ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గోవింద్ రెడ్డి, నాయకులు ఏసురత్నం సుధా, యుగంధర్ రెడ్డి, రిటైర్ టీచర్ దొరస్వామి, లోకనాథ్ రెడ్డి, ఉమాపతి రెడ్డి, సతీష్, కుప్పస్వామి, అబూరు, కృష్ణయ్య, సెల్వం, మురుగేష్ , తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు యువ నాయకులు
# కలగంధ సునీల్ ఆర్థిక సహాయం

**నాయుడుపేట,మేజర్ న్యూస్** అగ్ని ప్రమాద బాధితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కలగంధ సునీల్ అండగా నిలిచి ఆర్థిక సహాయం అందజేశారు. గత రెండు రోజుల క్రితం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని 20 వ వార్డు లోతు లోతు వాని గుంట లో నివాసముంటున్న యానాది సుబ్బమ్మ పూరీలు గ్యాస్ సిలిండర్ పేలి పూర్తిగా దగ్ధమైంది. ఈ క్రమంలో వైసీపీ నాయకులు సునీల్ 30 వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబీకులకు అందజేశారు. బాధితులు గృహ నిర్మాణం చేసుకునేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. సురేష్, ప్రశాంత్ శివ, శ్రీను, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



## తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయ అన్నదానానికి నిత్యవసర సరుకులు వితరణ



**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థానము లో నిత్య అన్నదానానికి దాతలు నిత్యావసర సరుకులు వితరణ గా అందజేసినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి సి. రవీంద్ర రాజు తెలిపారు. బుధవారం రొంపిచెర్ల మండలంలోని పెద్దగొట్టిగల్లు గ్రామపంచాయతీకి చెందిన దాతలు డాక్టర్ స్వర్ణలత, శ్రవణ్ కుమార్, కాత్యాయనీ, రుద్రతార లు దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థానము తలకోన నందు నిత్య అన్నదానముకు నిత్యవసర సరుకులు అందజేశారు. 11కేజీ ల కంది పప్పు, చెక్కెర 5 కేజీలు, 10 బస్తాల బియ్యము కార్యనిర్వహణ అధికారి చేతికి అందించారు. దాతలకు ఆలయ మర్యాదలతో అర్చకులు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఎ. సత్య ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవలో కూటమి నాయకులు



**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలో బుధ వారం ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ పిఎం కి సాన్ పథకంలో భాగంగా రెండవ విడత నిధుల విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి ఏం సి చైర్మన్ సమితి యాదవ్, బిజెపి పట్టణ అధ్యక్షులు జగదీష్ రాజు, పుంగనూరు డిసిసిబి చైర్మన్ పగడాల రమణ, జనసేన జిల్లా ప్రోగ్రామ్ సెక్రెటరీ చైతన్య రాయల్ ,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కవిత ,వ్యవసాయ శాఖ ఏడి ఏ శివకుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం లో భాగంగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

# యువతే దేశ భవిష్యత్...

ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ దూరదృష్టి
భాషా, సంస్కృతి ఐక్యతకు ప్రతీక ఈ ద్రావిడ విశ్వవిద్యాలయం.
పరిస్థితులు కఠినంగా ఉన్నా.. రాష్ట్రాన్ని చంద్రబాబు నిలబెడుతున్నారు
సిఐఐ సదస్సు సూపర్ సక్సెస్ అవ్వడంతో మూడు రోజుల్లోనే రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి.
సమాజాభివృద్ధి కోసం యువత ముందుకు రావాలి.
ద్రావిడ విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో నారా భువనేశ్వరి సమావేశం




**కుప్పం, మేజర్ న్యూస్:** యువత సమాజం హితం కోసం సోషల్ మీడియాను వినియోగించుకోవాలని, దేశ రక్షణ కోసం యువత ముందుకు రావాలని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. మొదటి రోజు కుప్పం పర్యటనలో భాగంగా ద్రవిడ యూనివర్సిటీలో విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె తన కళాశాల రోజులను గుర్తుచేసుకున్నారు.

**దేశ రక్షణకై ముందుకు కదలండి:** "మిమ్మల్ని చూస్తుంటే మా కాలేజీ రోజులు గుర్తుకు వస్తున్నాయి. ఆ రోజులు మళ్లీ రావు. చదువుకునేవాళ్లం, అప్పుడప్పుడు బంక్ కొట్టేవాళ్లం, సినిమాలు చూడడానికి వెళ్లేవాళ్లం నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని మధుర క్షణాలు అవి. భారతదేశపు భవిష్యత్ నాయకులు మీరందరు. మన దేశాన్ని ముందుకు తీసుకెళ్లేది మీరు. మనం ఏ పార్టీకి చెందినవాళ్ళమనేది, ఏ కులం, మతం, రంగు, భాషకు చెందినవాళ్లమనేది ముఖ్యం కాదు. ఈ దేశాన్ని కాపాడి, అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. నేడు దేశంలో నెలకొంటున్న పరిస్థితులను మనం చూస్తూనే ఉన్నాం. ఇది మన పని కాదు, పోలీసులు చూసుకుంటారు, ఇంటెలిజెన్స్ వర్గాలు ఉన్నాయి కాదా! అని మీరు అనకోకూడదు. ఒక పౌరుడిగా దేశం కోసం, రాష్ట్రం కోసం, ప్రజల కోసం మనం ఏం చేయాలి అనేది యువత ఆలోచించాలి. మా కుటుంబం కూడా ఎన్నో త్యాగాలు చేస్తోంది. మాకు మన రాష్ట్రం అభివృద్ధి, ప్రజలు శ్రేయస్సే ముఖ్యం. యువత.. ముఖ్యంగా విద్యార్థులైన మీరు, ఈ క్షణం నుంచే దేశానికి మేలు చేసే దారిలో మీరు నడవాలి. చెడు దారిలో వెళ్ళడం కాదు, ఇతరులకు మంచి చేయాలని తపనపడండి" అని పేర్కొన్నారు.

**ద్రావిడ భాష ప్రతిష్టతను పెంచిన వ్యక్తి ఎన్టీఆర్:** "ఈరోజు నేను రాజకీయ వేత్తగా రాలేదు. నా సమాజం, నా రాష్ట్రం, నా దేశం అభివృద్ధి గురించి ఆలోచించే ఒక బాధ్యతగల కార్పొరేట్ పౌరురాలిగా వచ్చాను. ఒక విధేయ భార్యగా, బాధ్యతగల తల్లిగా కూడా నా పాత్ర ఉంది. కానీ ఈరోజు మీ ముందుకు నేను ముఖ్యంగా 'ఒక తల్లి'గా వచ్చాను." ఈ మహా సంస్థ స్థాపన శ్రీ నందమూరి తారకరామారావు దూరదృష్టి. ఆయన తెలుగు ద్రావిడ భాషలకు ప్రతిష్టత తీసుకొచ్చిన వ్యక్తి. తమిళనాడు, కేరళ, కర్ణాటక ఈ రాష్ట్రాలు కూడా కలిసి ఆయన కలను సాకారం చేశాయి. ద్రావిడుల మధ్య ఉన్న భాషా సాంస్కృతిక ఐక్యతకు ఇది ప్రతీక. జాతి, మతం, రంగు, భాష ఇలాంటి భేదాలు మనల్ని విడదీయకూడదు. మనమందరం భారతీయులమే, దీన్ని ఎప్పటికీ మర్చిపోవద్దు. తెలుగు భాషపై, ద్రావిడ సంస్కృతిపై ఎన్టీఆర్ గారికి ఎంత ప్రేమ ఉందో అందరికీ తెలిసిందే. కుప్పం మా ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గం. నలభై ఏళ్లకు పైగా ఎన్టీఆర్, చంద్రబాబు తెలుగు ప్రజల ఆశలు, అంచనాలు, అభివృద్ధి ఈ మూడు అందించడానికి కృషి చేశారు. వారి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మీ భుజాల మీద కూడా ఉంది. ఈ ద్రావిడ విశ్వవిద్యాలయం ద్రావిడ భాషలు, భాష విజ్ఞానం, చరిత్ర, సాహిత్యం, తత్వశాస్త్రం, గిరిజన అధ్యయనాలు, సమాజ శాస్త్రం, మానవశాస్త్రం, కంప్యూటర్ సైన్స్ వంటి అనేక రంగాల్లో విద్యను అందిస్తూ ఒక జ్ఞాన స్తంభంలా నిలుస్తోంది. రెగ్యులర్ క్లాసులకు రావడానికి సాధ్యం కాని వారికి డిస్టంట్ విద్యా అవకాశాలు కూడా ఇస్తోంది" అని తెలిపారు.

**కష్ట సమయాల్లో మీరిచ్చిన ధైర్యం వెలకట్టలేనిది:** "నాడు రాష్ట్రాభివృద్ధికై ఎన్టీఆర్ వెలిగించిన ఆ దీపాన్ని ఈరోజు ఇక్కడి వరకు తీసుకువచ్చింది శ్రీ చంద్రబాబు నాయుడు గారు. పరిస్థితులు ఎంత విపరీతంగా ఉన్నా ఆయన మనోధైర్యం ఎప్పుడూ తగ్గలేదు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఆయన పడిన శ్రమ, అది ఆయన దేశభక్తి, నిబద్ధత, కష్టపడి పనిచేసే నైజం, విలువలు అన్ని రాష్ట్ర పునర్మిణానికి నాంది పలికాయి. అధికారంలో ఉన్నా, లేకపోయినా ఆయన ఎన్నడూ మనోధైర్యాన్ని కోల్పోలేదు. విమర్శలు వచ్చినా, విపత్తులు ఎదురైనా ఆయన సహనంతో ముందుకు సాగారు. విజయం మాత్రమే నాయకుడిని కొలిచే ప్రమాణం కాదు, కష్ట కాలంలో చూపిన వ్యక్తిత్వమే అసలైన కొలమానం అని తెలుగు ప్రజలు నిరూపించారు. మా జీవితంలో ఎన్నడూ మర్చిపోలేని ఘటన ఒకటి జరిగింది. రాజమండ్రి జైలులో చంద్రబాబుని నిర్భంధించినప్పుడు, యావత్ దేశ ప్రజలు వచ్చి నిలబడ్డారు. ఆ ప్రేమ, ఆదరణ మా కుటుంబానికి అపారమైన ధైర్యం ఇచ్చింది. నాయకుడిగా ఆయన చేసిన కష్టం ప్రజలు మరిచిపోలేదు. ఆ రోజున ప్రజలు చూపిన ప్రేమ జీవితాంతం మాకు మరపురాని ఋణం"అని అన్నారు. ఈ



సందర్భంగా తెలుగు ప్రజలకు మాత్రమే కాదు, ఈ దేశ ప్రజలందరికీ మా కుటుంబం తరఫున పాదాభివందనాలు తెలియజేశారు.

**సోషల్ మీడియాను మంచికి వినియోగించండి:** "టెక్నాలజీ మనల్ని కలిపేందుకు వచ్చిందనుకున్నాం. కానీ అది మనల్ని నిశ్శబ్దంగా దూరం చేస్తోంది. 4 నుండి 6 ఇంచ్‌ల స్క్రీన్‌లలో మనిషి జీవించడం మొదలైంది. తల్లిదండ్రులతో మాట్లాడటం తగ్గింది. స్నేహితులు, కుటుంబ సభ్యులతో హృదయానికి హృదయం కలిసే సంభాషణలు ఏమైపోయాయి. నేను సోషల్ మీడియా చెడు అని అనడం లేదు. ప్రపంచంలో ఏమి జరుగుతోందో తెలుసుకోవడం మంచిదే. కానీ మనం దానిలో మునిగిపోతూ, మన పక్కనే ఉన్న వారితో మాట్లాడటమే మర్చిపోతున్నాం. ఒకే ఇంట్లో నివసించే కుటుంబం సభ్యులు కూడా, ముఖం చూసి మాట్లాడకుండా మెసేజులు పంపుకుంటున్నారు. ఇదే పరిస్థితి. మన మధ్య ఉన్న అనుబంధాన్ని డిస్టర్బ్ చేస్తున్నది టెక్నాలజీ. నేను మీ అందరికీ ఒక విజ్ఞప్తి చేస్తున్నాను, టెక్నాలజీని దుర్వినియోగం చేయొద్దు. మంచి వాటికి వినియోగించండి, సమాజ అభివృద్ధికి ఉపయోగించండి. మనిషిని దగ్గర చేసేది సందేశాలు కాదు.. మనసుతో మాట్లాడే మాటే. ఈ రోజుల్లో ఒంటరితనం ఒక మహమ్మారి లాంటిదైపోయింది. ఒకరినొకరు చూడకుండా, వినకుండా, తోడుగా ఉండకుండా మనుషులు రోజులు గడిపేస్తున్నారు. మనమందరం ఎదుర్కొంటున్న, ఇంకా ఎదుర్కోబోతున్న సవాళ్లు ఎంతో పెద్దవి. ప్రపంచం మన కాళ్ల కింద నిశ్శబ్దంగా మారిపోతుంది. ఎప్పుడూ విడదీయలేని అనుకునే బంధాలను కూడా టెక్నాలజీ వినియోగం దెబ్బతీస్తున్నాయి. అందుకే నేను మనందరికీ, ముఖ్యంగా విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న యువతకు విజ్ఞప్తి చేస్తున్నాను... ఇటువంటి సమయంలో దేశ, సమాజ క్షేమం కోసం మీరు ముందుకు రావాలి. భయం, విభజన ఇవి మన మనసులను అస్థిరం చేస్తున్నాయి. కలపాల్సినవారి బదులు విడదీయడానికి ప్రయత్నించే శక్తులు మన మధ్య పెరుగుతున్నాయి. ఈరోజు మన దేశం ఒక కీలక మలుపు వద్ద నిలిచింది. ప్రజలు, సమాజంలో విశ్వాసాన్ని మళ్లీ నిర్మించాలి. ఒత్తిడిలో ఉన్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించాలి. విభజన చెందిన సమాజాన్ని మరోసారి ఒకటిగా నిలబెట్టాలి. ఈ మార్గం కష్టం అనిపించినా, మన జాతీయ స్వభావం మనకు చూపిన విలువలను గుర్తు చేసుకుంటే దారి స్పష్టమవుతుంది. దేశభక్తి, నిజాయితీ, కష్టపడి పనిచేయడం. ఇవి దూరంలో ఉన్న ఆదర్శాలు కావు. సమాజం పునర్నిర్మాణానికి అవే బలమైన పునాది" అని వ్యాఖ్యానించారు.

**తోటివారికి సాయపడే తత్వం ఉండాలి:** మనందరిలో సాయం చేసే గుణం, గౌరవం, మానవత్వం వంటి మంచి గుణాలు ఉన్నాయి. మనం సౌకర్యం కోసం కాకుండా నిజాయితీ కోసం నిలబడితే, మనకేం సంబంధం లేదు అని పక్కకు తప్పుకోకుండా మనుషులుగా స్పందిస్తే, మనకే లాభం వచ్చే పనులు కాకుండా మన చుట్టూ ఉన్నవారికి ఉపయపడే పనులు చేస్తే, అప్పుడు



ప్రపంచానికి మనం ఎలాంటి మనుషులమో తెలుస్తుంది. మన సమాజంలో చాలా మంది చిన్న చిన్న సేవలు చేస్తున్నారు. అది ఏదైనా సరే పెద్ద పని కావాల్సిన అవసరం లేదు. బాధలో ఉన్నవారికి అండగా నిలబడటం, అవసరమైనప్పుడు ముందుకు రావడం ఇవన్నీ హృదయంతో చేస్తున్నారు. ఎలాంటి ప్రతిఫలం వస్తుందో అన్న ఆశ లేకుండా చేస్తున్నారు. మనసుతో చేసిన మంచి పని ఎప్పటికైనా ఒకరోజు మనకి తిరిగొస్తుంది. అది ఒక కరుణగా రావచ్చు, దీవెనగా రావచ్చు, అవకాశం రూపంలో రావచ్చు. ఇదే మనల్ని ముందుకు నడిపిస్తుంటుంది. అందుకే మనకు పాడైపోయిన దాన్ని మళ్లీ సరిచేసే శక్తి ఉంది. మనలో కలిగిన విభజనను మళ్లీ ఐక్యతగా మార్చే శక్తి మనలోనే ఉంది. మన విలువలకు తగ్గ భవిష్యత్తును మనమే నిర్మించగలం అనే ఆశ నాకు ఉంది. ముందున్న మార్గం సులభం కాదు. కానీ మన బలం, మన ఏకత్వం, మన నిబద్ధత, మన విలువలకు కట్టుబాటు, రేపు మంచి జరుగుతుందన్న నమ్మకం. ఇవి ఏ కష్టాన్నైనా జయించగలవు. ఇవి మనలో ఉన్నంతవరకు మనం భవిష్యత్తును ఎవరూ ఆపలేరు. పని చేయడం, కష్టపడడం ఇవి మాత్రమే మన మంత్రం. దానికి ఎలాంటి షార్ట్‌కట్ లేదు" అని అన్నారు.

**నమ్మకం, పట్టుదలతో పని చేయండి:** "మనందరికీ ఒక విజన్ ఉంటుంది. దాన్ని చేరుకోవాలంటే ఆలోచన, పట్టుదల, సహనం తప్పనిసరి. జీవితం ఎప్పుడూ సూటిగా ఉండదు. ప్రతి ఒక్కరు ఏదో ఒక అడ్డంకి తప్పనిసరిగా ఎదుర్కొవాలి. కానీ మనం పడిన కష్టాలే మనల్ని మరింత బలంగా మార్చుతాయి. మన కోసం ఒకరు నిజంగా నిలబడ్డా చాలు, ఆ ఒక్క నమ్మకమే మనల్ని ముందుకు నడిపిస్తుంది. మనసులో మంచి సంకల్పం ఉంటే, కాలం కూడా మనకు కలిసివస్తుంది" అని పేర్కొన్నారు.

**రాష్ట్రాభివృద్ధే మన ధ్యేయం:** ప్రజల కోసం అలుపెరగకుండా చంద్రబాబు గారు పనిచేస్తూ జీవితం గడిపారు. "ఇన్ని వాగ్దానాలు చేశారు%ొ% ఇవన్నీ ఎలా సాధ్యమవుతాయి?"అని నేను ఆయన్ని ఎన్నోసార్లు అడిగాను. అప్పుడు చెప్పిన సమాధానం ఒక్కటే.."నేను రాష్ట్రం కోసం పనిచేస్తాను. డబ్బు తెస్తాను. నా ప్రజలను చూసుకుంటాను" అని ఆయన అన్నప్పుడు ఆయన నాకు భర్తగానే కాకుండా, ఒక బాధ్యతగల భారతీయుడిగానూ కనిపిస్తారు. ఆయనకు దేశంలోనే ఉన్నత పదవులను ఆఫర్ చేశారు. కానీ ఆయన దృష్టి మాత్రం ఎప్పటికి ఒకటే. అదే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి. మన రాష్ట్రం గత ఐదేళ్లు అనుభవించిన ఇబ్బందులు అందరికీ తెలుసు. ఆ కాలం ఇప్పుడు ముగిసింది. ఇప్పుడు మంచి కాలం మొదలైంది. ప్రజల ప్రభుత్వం తిరిగి వచ్చిందని చెప్పుకోవచ్చు. ఎందుకంటే పెట్టుబడిదారులకు నాయకత్వంపై నమ్మకం తిరిగి వచ్చింది. అందుకే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడుల వరద వస్తుంది. CII భాగస్వామ్య సదస్సులోనే రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దీంతో 16 లక్షల ఉద్యోగాలు సృష్టించబడతాయి. గూగుల్ విశాఖలో రూ.1.33 లక్షల కోట్లతో భారీ ఏఐ సిటీని నిర్మిస్తోంది. మిట్టల్ గ్రూప్స్ రూ.1.40 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ పెడుతోంది. బీపీసీఎల్ నెల్లూరులో రూ.94 వేల కోట్లతో రిఫైనరీ ఏర్పాటు చేస్తోంది. కుప్పంలో ఏకకాలంలో ఏడు పరిశ్రమలు, రూ.2,203 కోట్లు, 22,330 ఉద్యోగాలు వచ్చాయి. భోగాపురం విమానాశ్రయం 2026లో, పోలవరం 2027లో పూర్తవనున్నాయి. అమరావతి 2029లో సిద్ధమవుతుంది. లోకేష్ గారిని కూడా ప్రత్యేకంగా అభినందించాలి. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం ఆయన బాధ్యత. ఆయన కూడా రాత్రింబవళ్లు కష్టపడి పనిచేస్తున్నారు" అని అన్నారు.

**పోరాటాలను ఎదుర్కోని నిలబడాలి:** "పదవులు వస్తాయి.. పోతాయి. డబ్బు వస్తుంది.. పోతుంది. కానీ మనం పడిన కష్టం, పొందిన గౌరవమే మనల్ని నిలబెడతాయి. పట్టుదలతో ఎదగండి. కష్టాల్లోనే మన సంకల్పం పెరుగుతుంది. వ్యతిరేక పరిస్థితుల్లోనే మన గౌరవం వెలుగుతుంది. ప్రతి మనిషి జీవితంలో కనిపించే పోరాటాలు ఉంటాయి, కనిపించని పోరాటాలు ఉంటాయి. అవి మనల్ని తీర్చిదిద్దే గురువులు. పర్వతంలాంటి నమ్మకం, సముద్రంలాంటి ప్రేమ, సూర్యుడిలాంటి సేవ, ఈ మూడు ఉంటే మన జీవితం ముందుకు సాగుతుంది. జీవితాన్ని సింపుల్‌గా ఉంచండి. మంచితనంతో ఉంచండి. ఇతరులకు సేవ చేసే గుణాన్ని కలిగి ఉండండి. గౌరవంతో జీవించండి" అని విద్యార్థులకు సందేశం ఇచ్చారు.





